# ఉమ్మడి జిల్లాలో సేవల విస్తరణకు ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాచరణ సమాజసేవే ప్రధాన ధ్యేయం

### సభ్యులందరూ బాధ్యతగా పనిచేయాలి

**గట్టుప్పల్, నీ దగ్గర వార్తా ప్రతినిధి, జులై 12:**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాచరణను ప్రారంభించినట్లు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. ఆదివారం గట్టుప్పల్‌లోని ఇ.ఎల్.వి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ఫౌండేషన్ క్రియాశీలక సభ్యుల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, సేవల విస్తరణ, సంస్థ విధివిధానాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, సమాజసేవే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవా కార్యక్రమాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, అత్యవసర సహాయం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలతో పాటు వివిధ సేవలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని చెప్పారు. సంస్థ అభివృద్ధికి ప్రతి సభ్యుడు అంకితభావంతో పనిచేయాలని, ప్రజల్లో ఫౌండేషన్‌పై మరింత విశ్వాసం పెరిగేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో సేవా విభాగాలను బలోపేతం చేయడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, కొత్త ప్రాజెక్టులను అమలు చేయడం వంటి అంశాలపై సభ్యులతో సమగ్రంగా చర్చించారు. సభ్యులు కూడా ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించేందుకు పలు సూచనలు చేశారు. వాటిని పరిగణనలోకి తీసుకుని త్వరలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా సేవలను విస్తరించేందుకు ప్రతి సభ్యుడు సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో ఫౌండేషన్ క్రియాశీలక సభ్యులు, ఆర్మీ గ్రూపు సభ్యులు, పలువురు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొక్కిరేణి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హామీ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 12**

మునగాల: మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామఅభివృద్ధికి నిధులు కేటాయిస్తానని కోదాడ శాసనసభ్యులు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు హామీ ఇచ్చారని గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం కోదాడ తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు సర్పంచ్ శ్రీను తెలిపారు గ్రామంలో డ్రైనేజీ అంతర్గత రోడ్ల సిసి రోడ్ల నిర్మాణం శ్రీ శక్తి భవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్క భవనం ఎస్సీ బాలుర హాస్టల్ భవన భవనం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరి గోడ రెండో సెంటర్ అంగన్వాడి కేంద్ర పక్క భవనం కావాలని గ్రామంలో మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు కొక్కిరేణి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు కొక్కిరేణి గ్రామాన్ని ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేస్తానని దాసరి శ్రీను తెలిపారు, ఈకార్యక్రమంలో,మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, గ్రామమాజీ సర్పంచులు ఒక్కవంతల ప్రభాకర్ రావు, రావులపెంట వెంకన్న, నందిగామ సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల (కళాశాల) ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసిందని చైల్డ్ గర్ల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కత్తుల అరుంధతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలో పరీక్ష ద్వారా విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు .ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్ఓ సావిత్రి ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.




# 1999-2000,పదవ తరగతి,పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### -26 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న బాల్య మిత్రులులి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జులై 12**

మునగాల:మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఘనంగా జరిగింది. సుమారు 26 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందం, ఆత్మీయతతో కళ్లలో ఆనందబాష్పాలు మెదిపించారు. 1999- 2000 వ బ్యాచ్‌కు చెందిన మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను ఒక్కసారి తిరిగి స్మరించుకున్నారు. అప్పటి గురువులు, స్నేహితులు,తరగతి గదులు, ఆట స్థలాలు అన్నీ గుర్తుచేసుకుంటూ పాత రోజులను మళ్లీ జీవించినట్లయ్యింది. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, జీవితంలో ఎంత దూరం వెళ్లినా పాఠశాల అనుబంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని పేర్కొన్నారు. తమను తీర్చిదిద్దిన గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ గురువులను సన్మానించి గౌరవించారు. ఈకార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమం పాఠశాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచేలా విజయవంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు నిరంజన్ రెడ్డి,




దయనంద్, రామ్మోహన్ రావు, శంకరయ్య, రత్నాచారి, రంగారావు, అనంత రాములు, శ్రీనివాస్ రావు, విద్యార్థులు మాధవరావు, లక్ష్మినారాయణ, దస్తగిరి, గణేష్, ఉపేందర్, ఎం ఆర్ సి,బిందెల నరసింహారావు, గడ్డం శ్రీనివాస్ యాదవ్, లింగరాజు, మహేశ్వరి, బంగారపు నాగలక్ష్మి,, సుంకరి సరళ,పలువురు పూర్వ విద్యార్థు పాల్గొన్నారు.

# నూతనమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన కాసర్ల కోటేశ్వరరావు

### ఘనంగా సన్మానంచేసిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ బృందం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 12**

మునగాల:మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు కి ఆదివారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఘనంగా శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, సీనియర్ నాయకులైన కాసర్ల కోటేశ్వరరావు,కు సరైన సమయంలో ఈ అవకాశం లభించడం సంతోషదాయకమని మండలంలో అన్ని గ్రామాల్లో. ఉన్న కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానంగా ఉండి అభివృద్ధికి సహకరించాలని అందరి మన్ననలు పొందేలా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డ బోయిన.ప్రశాంత్,వార్డు సభ్యులు షేక్ అజీజ్



# పాము కాటుతో గొర్రెల కాపరి మృతి

**గట్టుప్పల్: నీలగిరి వార్త ప్రతినిధి ,జూలై 12:**

గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో పాముకాటుతో ఓ గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము సత్తయ్య (70) రోజువారీ మాదిరిగానే గొర్రెలను మేపేందుకు పొలాలకు వెళ్లాడు. ఈ సమయంలో గుర్తుతెలియని పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సత్తయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



# మునగాల నూతన ఎస్సైగా సంజీవరెడ్డి బాధ్యతల స్వీకరణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 12**

మునగాల:మునగాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ గా సంజీవరెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మునగాలలో ఎస్సైగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ బదిలీపై మటంపల్లి మండలానికి వెళ్లడంతో, నల్లగొండ జిల్లా గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సంజీవరెడ్డిని మునగాల పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై సంజీవరెడ్డి మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.



# "సింగరేణి లో మెడికల్ బోర్డు సాధన కోసం నిరవధిక నిరహార దీక్ష:

### హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ సభ్యులు రియాజ్ అహ్మద్"

**నీలగిరివార్త:**

సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం జూలై 20వ తేదీన రామగుండంలో కుటుంబ సభ్యులతో కలిసి 'వంటావార్పు – నిరవధిక నిరాహార దీక్ష' చేపట్టనున్నట్లు హెచ్ఎంఎస్ తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రకటించారు. కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో ఇటీవల చేపట్టిన 'బాయి బాట' కార్యక్రమం 100% విజయవంతమైందని వారు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు:**

. మెడికల్ బోర్డ్ కొనసాగింపు మరియు మారుపేర్ల (అలియాస్ నేమ్స్) సమస్యల తక్షణ పరిష్కారం. టెన్త్ పాస్ కాలేదనే సాకుతో ఆపిన వారసత్వ ఉద్యోగాల మంజూరు. "సొంతఇంటిపథకం" కింద హౌసింగ్ బోర్డ్ సొసైటీ ఏర్పాటు మరియు పారదర్శక ప్రమోషన్ పాలసీ అమలు.

**ముఖ్య అంశాలు:**

1 అనుబంధ సంఘాలపై విమర్శలు:లిలి కార్మికుల పక్షాన నిలబడాల్సిన



ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు యాజమాన్యానికి, అధికార పార్టీకి బ్రోకర్లుగా మారారని హెచ్ఎంఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రధాన సమస్యలను పక్కనపెట్టి, 40 డిమాండ్లతో వారు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు

. తాడిచెర్ల–2 విజయం: ప్రైవేట్ వేలంపాటను అడ్డుకుని, తమ నిరంతర పోరాటం వల్లే 'తాడిచెర్ల–2' ప్రాజెక్టు సింగరేణికే దక్కేలా చేశామని గుర్తుచేశారు.

**యాజమాన్యానికి అల్టిమేటం:**

సింగరేణి యాజమాన్యానికి మరో 7 రోజుల సమయం మాత్రమే ఉందని, 20వ తేదీ లోపు మెడికల్ బోర్డుపై అధికారిక ప్రకటన చేయకపోతే కవితక్క నాయకత్వంలో కార్మికులంతా ప్రత్యక్ష పోరాటానికి (హంగర్ స్ట్రైక్) దిగి యాజమాన్యం మెడలు వంచుతామని నాయకులు హెచ్చరించారు. ఫేస్బుక్లలో లో ప్రేక్షకపాత్ర వహించకుండా కార్మికులంతా రామగుండం చేరుకుని దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ, గోశిక అశోక్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, వెంకట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, కిరణ్ ఆర్ జి వన్ జి–1 చీఫ్ వైస్ ప్రెసిడెంట్, క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ సెక్రటరీ , సతీష్ జాయింట్ సెక్రెటరీ, గోస్క శ్రీకాంత్ సెక్రెటరీ –3, ఎస్.కెవలి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, పిట్ సెక్రటరీలు చందర్, రామ్ చరణ్, మహేందర్, రాజశేఖర్, విష్ణు, రాజేష్ , శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియలో తప్పులు దొర్లొద్దు

## జూలపల్లిలో ఓటరు లిస్ట్ సర్ కౌంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్

**నీలగిరివార్త:**

ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని,ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి జాగ్రత్తలతో వివరాలను నమోదు చేయాలని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ అధికారులను ఆదేశించారు.ఆదివారం పెద్దపల్లి జిల్లా, కమాన్ పూర్ మండలం,జూలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ లిస్ట్ సర్ కౌంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.కౌంటర్లలో జరుగుతున్న నమోదు ప్రక్రియను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ**

ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.లాగిన్ ద్వారా దరఖాస్తుదారుడి మొబైల్ నెంబర్ లేదా ఎపిక్ నెంబర్ ఉపయోగించి లాగిన్ కావాలని సూచించారు.ముఖ్యంగా 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్నట్లయితే.దానికి సంబంధించిన నియోజకవర్గం పేరు,పార్ట్ నంబరు, సీరియల్ నంబరు వివరాలను అత్యంత జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు.ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డు వివరాలు లభ్యం కాకపోతే, సర్చ్ ఆప్షన్ ద్వారా సదరు దరఖాస్తుదారుడి తల్లిదండ్రుల లేదా అర్హత కలిగిన సమీప బంధువుల వివరాలను వెతికి, వాటి ఆధారంగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**డాక్యుమెంట్ల అప్‌లోడ్ తప్పనిసరి**

నమోదు సమయంలో వ్యక్తిగత వివరాలు,కుటుంబ సభ్యుల సమాచారం, ప్రస్తుత చిరునామా, మొబైల్ నెంబర్ వంటి వివరాలను నిశితంగా పరిశీలించి ఎంటర్ చేయాలని ఆర్డీవో తెలిపారు. వీటికి సంబంధించిన అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తప్పకుండా సిస్టమ్‌లో




అప్‌లోడ్ చేయాలన్నారు.ప్రక్రియ అంతా పూర్తయి,దరఖాస్తును విజయవంతంగా సమర్పించిన తర్వాతే ఆ రశీదును డౌన్లోడ్ చేసుకోవాలని, లేదా స్క్రీన్ షాట్ తీసుకొని భద్రపరచుకోవాలని దరఖాస్తుదారులకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో వెంట కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, బీఎల్ఓలు స్వప్న, లావణ్య, వీఓఏలు ప్రేమలత, స్వప్నతో పాటు పలువురు రెవెన్యూ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న

## బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**నీలగిరివార్త:**



ఈరోజు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి టి. హరీష్ రావు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ, ప్రతి అర్హులైన ఓటరికి అవగాహన కల్పించాల్సిన అవసరం, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రాధాన్యతపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు తన ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు, కొత్త నమోదు, మార్పులు సకాలంలో పూర్తి చేసుకునేలా పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారు, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శంకర్ యాదవ్ యాదగిరి యాదవ్ బొల్లారం బాల్ రెడ్డి సోమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**నీలగిరివార్త::**

ప్రధానమంత్రిప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు,దేశ ప్రగతి, అభివృద్ధికి ఆకర్షితులై కేసముద్రం మండలం కోరుకొండపల్లి,మేగ్యాతండా గ్రామాల నుండి పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ మేరకు కోరుకొండపల్లి గ్రామంలో కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన ఆదివారం భారీ చేరికల కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు హాజరయ్యారు కోరుకొండపల్లి గ్రామం నుండి ముంజల శ్రీనివాస్,నాగెల్లి నవీన్,మేగ్యా తండా నుండి భూక్య నరేష్,గుగులోత్ దిలీప్,భూక్య గణేష్,భూక్య అనిల్,భూక్య దినేష్,భూక్య నవీన్,భూక్యవెంకన్న, లకావత్ నరేందర్,భూక్య వెంకన్న తదితరులు బీజేపీలో చేరారు.వీరందరికీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ పార్టీ కండువాలు కప్పి,సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అభివృద్ధి, సంక్షేమమే బీజేపీ ధ్యేయం జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లుఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్యకర్తల్లో తీవ్ర ఉత్తేజాన్ని నింపారు "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా అవతరిస్తోంది. ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది. అవినీతి రహిత,పారదర్శక పాలనకు ఆకర్షితులై నేడు యువత,వివిధ వర్గాల నాయకులు స్వచ్ఛందంగా బీజేపీలోకి వస్తున్నారు రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేక శక్తులపై మన పోరాటం మరింత తీవ్రం కావాలి.కొత్తగా చేరిన నాయకులు,కార్యకర్తలు పాతవారితో కలిసికట్టుగా పనిచేసి,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి,ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయడానికి నడుం



బిగించాలి"పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ సభాధ్యక్షత వహించిన మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ.. "కేసముద్రం మండలంలో బీజేపీ రోజురోజుకూ ప్రజాదరణ పొందుతోంది. కోరుకొండపల్లి, మేగ్యా తండా నుండి ఇంతమంది యువకులు, నాయకులు పార్టీలోకి రావడం మన బలాన్ని మరింత పెంచింది. మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై బీజేపీ ఎల్లప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుంది. ప్రజల పక్షాన నిలబడి పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుంది. అందరం కలిసికట్టుగా కేసముద్రం మండలంలో బీజేపీని అగ్రస్థానంలో నిలబెడదాం" అని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కేసముద్రం పట్టణ కన్వీనర్ బోగోజు నాగేశ్వరా చారి ,బీజేపీ నాయకులు కోరుకొండపల్లి బీజేపీ నాయకులు బేతి వెంకన్న,భీరం రవీందర్ రెడ్డి, భూక్య విజయ్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# హోంగార్డుల ఉద్యోగ భద్రత కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీ వినతి పత్రం

**నీలగిరివార్త:**

వాలంటీర్ వ్యవస్థకు ముగింపు పలికి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి

హైదరాబాద్: దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు చట్టంలో మార్పులు చేయాలని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించింది. సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో సమర్పించిన ఈ వినతిలో, దేశవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల మంది హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటికీ వాలంటీర్లుగానే కొనసాగుతున్నారని పేర్కొన్నారు. సుమారు 70 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వాలంటీర్ వ్యవస్థ కారణంగా హోంగార్డులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, ఇతర సంక్షేమ సౌకర్యాలు లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు. హోంగార్డుల ఆర్థిక పరిస్థితులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని మార్చి, చట్ట సవరణల ద్వారా శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా 1946--47, 1962--63 నాటి హోంగార్డ్ చట్టాల్లో అవసరమైన మార్పులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆఫీసర్స్ నారాయణ రెడ్డి, నర్సింగ్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేయవచ్చు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నీలగిరివార్త:**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ) సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా ఈపీఐసీ నంబర్‌తో లాగిన్ అయి, ఎస్ ఐ ఆర్ (ఈ ఎఫ్) ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు.అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా (ఎస్ ఐ ఆర్)కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం (ఏ సి),పార్ట్ నంబర్,సీరియల్



నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 ఎస్ ఐ ఆర్ వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు.వ్యక్తిగత వివరాలు,కుటుంబ సభ్యుల వివరాలు,చిరునామా,మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని,అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు.ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే ను డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ), ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గుండారం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నీలగిరివార్త:**

పెద్దపల్లి జిల్లా, కమాన్ పూర్ మండలం, గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు సర్ సద్వినియోగం చేసుకోవాలని గుండారం సర్పంచ్ జంగిలిపోచాలు అన్నారు. గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రజలకు పై అవగాహన కల్పించి నమోదు కార్యక్రమాన్ని చేశారు. ప్రజలు వెంటనే తమ ఓట్ల సవరణలు కార్యక్రమంలో పాల్గొని పూర్తి చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి పోచలు ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్ వార్డ్ సభ్యులు బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.



# కమాన్‌పూర్ శ్రీ ఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.32 వేల విరాళం

**నీలగిరివార్త:**

పెద్దపల్లి జిల్లా,కమాన్ పూర్ మండల కేంద్రంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆది వరాహస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు తమ ఉదారతను చాటుకున్నారు.ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనుల నిమిత్తం ఆదివారం వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు సిద్ధిర సురేష్,కరీంనగర్ కిరాణా అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు ఎనగందుల మునీందర్ కలిసి సంయుక్తంగా 32 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.ఆదివారం స్వామి వారిని దర్శించుకున్న అనంతరం,ఆదివరాహ సన్నిధానంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్,పాలకమండలి డైరెక్టర్లకు ఈ నగదును వారు బహూకరించారు.ఆలయ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న చైర్మన్,డైరెక్టర్ల కృషిని ఈ సందర్భంగా దాతలు అభినందించారు.

**ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ**

విరాళం అందించిన దాతలు సిద్ధిర సురేష్,ఎనగందుల మునీందర్‌లకు ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్,అర్చకులు వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి,శేషవస్త్రంతో (కండువా) ఘనంగా సత్కరించారు.అనంతరం స్వామి వారి పవిత్ర చిత్రపటాన్ని బహుమతిగా అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.దాతల కుటుంబ సభ్యులందరికీ శ్రీ ఆదివరాహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,వారంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అర్చకులు




ఆకాంక్షించారు.అలాగే వారి వృత్తి,వ్యాపార రంగాల్లో మరింత గొప్ప ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి డైరెక్టర్లు బూస శ్రీనివాస్ గౌడ్,బొజ్జ సతీష్,కొంతం శ్రీనివాస్,గాజుల శ్రీనివాస్,చాట్ల రాయమల్లు,అనవేన శ్యామల సదయ్యతో పాటు ఆలయ సిబ్బంది,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు రథయాత్ర ఆహ్వానం

**నీలగిరివార్త:**

ప్రగతి నగర్ శ్రీ జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 18న ప్రగతి నగర్ పరిధిలో నిర్వహించ తలపెట్టిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ విశిష్టతను వివరించి, ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఎంపీని కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్‌కు శాలువా కప్పి, రథయాత్ర ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.?ఎంపీని కలిసిన వారిలో శ్రీ జగన్నాథ రథయాత్ర కమిటీ ప్రతినిధులు కన్నయ్య, కృపాదాస్, శ్రీధర్ మరియు ప్రగతి నగర్ ముఖ్య నాయకులు బొట్ల తిరుపతి, తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్ తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి ప్రజలనుదేశించి కాళేశ్వరం ఇతర బ్యారేజీల పరిస్థితిపై వివరణలు ఇవ్వడం జరిగింది

**నీలగిరివార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉత్తర తెలంగాణకు వ్యవసాయానికి ఇతర అవసరాలకు మరియు హైదరాబాద్ చుట్టుముట్టున్న కోటిన్నరమందికి మంచినీటి అవసరాలు తీర్చే ప్రాణ ఆయువు కాళేశ్వరం ప్రాజెక్టు పై ఎలాంటి శ్రద్ధ లేదనుకోవడం గత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలన నిదర్శనం. ఐదు ఆరు సంవత్సరాల కాళేశ్వరం ప్రాజెక్టు లను గత కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేసింది. కానీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర ప్రాజెక్టుల లోటుపాట్లను రెండు సంవత్సరాల్లో సరిదిద్దాల్సిన సమయంలో శ్రద్ధ తెలంగాణ రైతులు ప్రజల పట్ల అంకితభావన లేకపోవడమే కారణం. కెసిఆర్ పాలనా తప్పులను అవినీతి అక్రమాలను నిర్బంధాలను విసిగి వేసారిన చెందిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంకి అవకాశం ఇచ్చినా తెలంగాణ ప్రజలు.

కానీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ అన్ని రంగాల్లో విఫలమైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పాలన తప్పులను మసిమూసి మారేడుగా చేస్తూ తెరాస ఖజ= కేంద్ర ప్రభుత్వ బీజేపీపై నెపం నెట్టడం తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చెయ్యడం సిగ్గుచేటు నమ్మి అధికారం అప్పాజెప్పిన తెలంగాణ ప్రజలను మరోసరి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నట్టేట ముంచడమే. తెలంగాణ సకల



జన ప్రజల సమస్యల పరిష్కారంలో అవినీతి అక్రమాలు చేయడంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ లో దొందు దొందే అని విషయాన్ని గ్రహించాలని ఈ ప్రజలను సందర్భంగా కోరుతున్నాం. మొన్న బాసర వెళ్లడం జరిగింది. బాసర గోదావరి నదికి మహారాష్ట్ర వైపు నుండి వరదల కారణంగా నది ప్రవాహం ఫ్లో వేగంగా ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరిచి వర్షాభావ పరిస్థితి ఇదే విధంగా ఉంటే వచ్చే కొన్ని నెలల్లో జరగబోయే భయంకరమైన కరువు నుండి ఉత్తర తెలంగాణ రైతులను, మేడ్చల్ హైదరాబాద్ పరిసరా నివసించే ప్రజలకు త్రాగునీటి ఇతర అవసరాలకు రక్షణగా ఊరట ఇచ్చే విధంగా గోదావరి జలాలను వెంటనే లిఫ్ట్ చేసే విధంగా నీటిపారుదల శాఖ నదుల పర్యవేక్షణకు సంబందించిన నిపుణులను సంప్రదించలని కార్యాచరణలను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం...పాతూరు సుధాకర్ రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు

**మియాపూర్ నేటి శుభోదయ**





ఆదివారం నాడు మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ ప్రగతి కళా మండపంలో జరిగిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమంలో 267 మంది క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్స్ చేయించుకున్నారు. దీనీలో157 మంది మహిళలు, 110 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇంటి భోజనం కి ప్రాధాన్యత ఇస్తూ , ప్లాస్టిక్ రహిత వాతావరణం నెలకొల్పడినప్పుడే క్యాన్సర్ బారి నుండి విముక్తి కాగలుగుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు అందరూ కూడా జంక్ ఫుడ్ మరియు ప్లాస్టిక్ వస్తువులు వాడటం అలవాటు పడిపోయి లేని రోగాలు తెచ్చుకుంటున్నారని అన్నారు. మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ , సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి దోనెపూడి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 44 సేవ కార్యక్రమలు చేయడం జరిగినది, ఇప్పటివరకు 18 ఉచిత వైద్య శిబిరాలు పెట్టడం జరిగినది, అలాగే ఇది 19 వ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం అని తెలిపారు, మియాపూర్ డివిజన్ నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాన్సర్ టెస్టులు , స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కార్యక్రమంను సమన్వయం చేశారు. ప్రగతి ఎంక్లేవ్ తరుపున సమ్మెట ప్రసాద్, స్వామి డాక్టర్ రవి, శ్రీమతి విశాలాక్షి , రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , బాబ్జి, సత్యనారాయణ, రాజేశ్వరి, పద్మశ్రీ, మంజుల, లావణ్య, ఉమాదేవి, కృష్ణవేణి, శాంతి, సువిన, భవాని, కమల, గాయత్రి, శ్రీదేవి, సరళ , ప్రసన్న, పద్మావతి, ఛాయాదేవి, ఈశ్వరి, శ్రీవిద్య, దివ్య , బిందు, డాక్టర్ శ్రీదేవి, స్వర్ణ, భవాని, శైలజ , శ్రీ ,స్వప్న, పద్మ, కీర్తి, హిమబిందు, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, డాక్టర్ రవికుమార్, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి , శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్,పెదబాబు, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, యశ్వంత్, ప్రసాద్, వెంకటరావు, మూర్తి , నాని, రాము లు పాల్గొనడం జరిగినది. లో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు లు మియాపూర్ నేటి శుభోదయ ..

ఆదివారం నాడు మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ ప్రగతి కళా మండపంలో జరిగిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమంలో 267 మంది క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్స్ చేయించుకున్నారు. దీనీలో157 మంది మహిళలు, 110 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఇంటి భోజనం కి ప్రాధాన్యత ఇస్తూ , ప్లాస్టిక్ రహిత వాతావరణం నెలకొల్పడినప్పుడే క్యాన్సర్ బారి నుండి విముక్తి కాగలుగుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు అందరూ కూడా జంక్ ఫుడ్ మరియు ప్లాస్టిక్ వస్తువులు వాడటం అలవాటు పడిపోయి లేని రోగాలు తెచ్చుకుంటున్నారని అన్నారు. మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ , సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి దోనెపూడి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 44 సేవ కార్యక్రమలు చేయడం జరిగినది, ఇప్పటివరకు 18 ఉచిత వైద్య శిబిరాలు పెట్టడం జరిగినది, అలాగే ఇది 19 వ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం అని తెలిపారు, మియాపూర్ డివిజన్ నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాన్సర్ టెస్టులు , స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కార్యక్రమంను సమన్వయం చేశారు. ప్రగతి ఎంక్లేవ్ తరుపున సమ్మెట ప్రసాద్, స్వామి డాక్టర్ రవి, శ్రీమతి విశాలాక్షి , రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , బాబ్జి, సత్యనారాయణ, రాజేశ్వరి, పద్మశ్రీ, మంజుల, లావణ్య, ఉమాదేవి, కృష్ణవేణి, శాంతి, సువిన, భవాని, కమల, గాయత్రి, శ్రీదేవి, సరళ , ప్రసన్న, పద్మావతి, ఛాయాదేవి, ఈశ్వరి, శ్రీవిద్య, దివ్య , బిందు, డాక్టర్ శ్రీదేవి, స్వర్ణ, భవాని, శైలజ , శ్రీ ,స్వప్న, పద్మ, కీర్తి, హిమబిందు, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, డాక్టర్ రవికుమార్, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి , శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్,పెదబాబు, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, యశ్వంత్, ప్రసాద్, వెంకటరావు, మూర్తి , నాని, రాము లు పాల్గొనడం జరిగినది.

## మియాపూర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని పర్యవేక్షించిన

### యలమంచి ఉదయ్ కిరణ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**



భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ స్థానిక నాయకులు, నివాసితులతో కలిసి మియాపూర్ పరిధిలోని పలు ప్రాంతాలు, మక్తా డివిజన్‌లోని ప్రజా షెల్టర్స్, బీకే ఎంక్లేవ్‌తో పాటు ఇతర నివాస ప్రాంతాలను సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రత్యక్షంగాపర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగాపరిశీలించుకొని, తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, ఎన్యూమరేషన్ ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో కూడా సులభంగా సమర్పించవచ్చని వివరించి, ఫారమ్‌ను ఎలా పూరించాలో మియాపూర్ ప్రజలకు దశలవారీగా స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రావిపాటి వెంకటేశ్వర్లు, రెడ్డమ్మ, గోపాలకృష్ణ, శ్రీనివాస్,ధనుంజయ , ఎంసీ రెడ్డి ,రామకృష్ణ, శ్రీను, నవీన్, వంశీ, ప్రవీణ్, రామ్, శశితో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీకార్యకర్తలు, యువకులు , కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్నీ జయప్రదం చేశారు

## పిసిఎల్ 6 క్రికెట్ టోర్న మెంట్ లో పాల్గొంటున్న పోటో

### వీడియో గ్రాఫర్స్ టీం కి బలరాం యాదవ్ తోడ్పాటు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక పిసిఎల్-6 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జట్టుకు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బలరామ్ యాదవ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక అసోసియేషన్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### రంగాపూర్ లో మహాకాళి,బీరప్ప,కామరాతి, ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 12**

మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం నందిగామ మండలంలోని రంగాపూర్ లో గొల్ల,కురుమల కుల దైవం బీరప్ప స్వామి,మహాకాళి,కామరాతి, ధజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సంస్కృతీసంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. మహంకాళి, బీరప్ప,కామరాతి కల్యాణోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. మహంకాళి, బీరప్ప,కామరాతి దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు,అవినాష్,అశోక్ లింగం,రమేష్,శ్రీను,బిక్షపతి,వనపల్లి ధనుష్,తోట అరుణ్, కల్వకోల్ అజయ్,సదువుల సాయి తేజ,పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





# కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నాయకులవుతారు

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**మియాపూర్ నీలగిరి వార్త :**




కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నాయకులవుతారనీ, కులం, మతం చూసి కాదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఉమ్మడి మియాపూర్ డివిజన్, న్యూ కాలని లో బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో 57 బూత్ లున్నాయనీ, ఆశావహులకు ఇది మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకొంటూ. బస్తీలోకి, అపార్ట్ మెంట్ లకు వెళ్ళి ఓట్ నమోదు చేయంచాలి అన్నారు. శేరిలింగంపల్లి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ వాళ్ళు తప్పా ఎవరు తిరుగుతలేరనీ ప్రజలే చెప్తున్నారని, మీరు ఇంటింటికి తిరిగి పరిచయాలు పెంచుకోవాలని సూచించారు. నాయకులు నాయకులుగా ఉంటూనే కార్యకర్తలను కాపాడుకునే వాళ్ళు మాత్రమే నాయకులు అవుతారనీ, అలా ప్రజల్లోకి వెళ్లండి తెలిపారు. సర్వే లో బిఆర్ ఎస్ మొదటి స్థానంలో ఉండగా, కాంగ్రెస్ మూడో స్థానంలో ఉందనీ అన్నారు. ఈ మధ్య సీఎం రేవంత్ రెడ్డి కోర్టు కేసులో ఉన్న భూమిలో సీఎంసీ బిల్డింగ్ నిర్మాణానికి ఎలా శంకుస్థాపన చేశారనీ. ఇది వారికున్న అవగాహన లోపమా లేక ప్రజలను మభ్యపెట్టడమేనా అని ప్రశ్నించారు. అన్ని అభి వృద్ధి పనులు చేసింది బిఆర్ఎస్ అని అందరికి తెలుసనీ, మహిళలకు చీరలిచ్చి కళ్ళ పరీక్షలు చేసుకొని మీ ఆస్తుల వివరాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు ఎగ్గొట్టడానికి ఇదో కుట్ర అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు మూడు సీట్లు కూడా రావు, గుర్తు పెట్టుకో, గ్రామాల్లో కాంగ్రెస్ అంటేనే చీదరించుకుంటున్నారనీ అన్నారు. ప్రజల పక్షాన నిలబడ్డవాల్లే నాయకులవుతారు కానీ కులం చూసి కాదన్నారు. శేరిలింగంపల్లి లో ఎక్కువ సీట్లు గెలిస్తే మేయర్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో తిరగాలని, అన్ని డివిజన్ లో గెలిపించాలి, మళ్ళీ రివ్యూ మీటింగ్ పెడతాను. అందరిని కలుపుకొని వెళ్లాలని, మీ వెంట నేనుంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలను ఇబ్బందులు పెట్టేవారిని అదే రీతిలో సమాధానం చెప్తామన్నారు. అధికారులు కూడా ఆచితూచి ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, రంగారావు, రోజా కలిదిండి, బిఎస్ ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, కొంచె శివరాజ్ ముదిరాజ్, గంగారం నర్సింగ్ రావు, వరలక్ష్మీ, డాక్టర్ బిక్షపతి, జంగం సంఘమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేటలో ఏడంతస్తుల బోనం

## అద్భుత విన్యాసాలు..

## ఆకట్టుకున్న రామచంద్రయ్య..

కూకట్ పల్లి నీలగిరి వార్త ..



నగరంలో ఆషాఢ బోనాల సందడి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాల సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో రామచంద్రయ్య అనే భక్తుడు ఏడంతస్తుల భారీ బోనాన్ని ఎత్తి తన అపారమైన భక్తిని చాటుకున్నాడు. కేవలం తలపై బోనం ఎత్తడమే కాకుండా, తన అద్భుతమైన శారీరక శక్తులతో, కఠినమైన విన్యాసాలు చేసి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. అమ్మవారికి బోనం సమర్పించే క్రమంలో తన దేహదారుఢ్యంతో చేసిన సాహసకృత్యాలు భక్తులను విశేషంగా అబ్బురపరిచాయి. ఏడంతస్తుల బోనాన్ని అవలీలగా మోస్తూ ఆయన ప్రదర్శించిన ప్రతిభ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయ్య ప్రదర్శించిన ఈ అద్భుత భక్తికి, సాహసాలకు ముగ్ధులైన తోటి భక్తులు ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.

# చిట్టి గిద్ద గ్రామంలో చత్రపతి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన

విగ్రహ దాత.చేవెళ్ల మాజీ శాసనసభ్యులు. కేఎస్ రత్నం

విగ్రహ ఏర్పాటు గ్రామ ప్రజలందరూ సహకరించాలి. గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల కేంద్రంలోని చిట్టి గిద్ద గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కే ఎస్ రత్నం ఆయన మాట్లాడుతూ.గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి భూమి పూజ చేసి విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాలుగా గ్రామస్తులు సహకరించడం ఎంత గర్వకారణమని అదేవిధంగా. చత్రపతి శివాజీ 18..ఫిట్ల విగ్రహాన్ని నేనే ఇప్పిస్తానని మాజీ శాసనసభ్యులు. కె ఎస్ రత్నం తెలిపారు. గ్రామంలో కులాలకతీతంగా గ్రామస్తులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు మాట్లాడుతూ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని స్థాపించడానికి భూమి పూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నాతోటి మిత్రులు గ్రామ ప్రజలు మాకు సహకరించడం సంతోషకరమని తెలిపారు గ్రామంలోని పెద్దలు ఈ కార్యక్రమాన్ని అందరు సహకరించి పెద్ద ఎత్తున నిర్వహించే విధంగా సహకరించాలని తెలిపారు. చిట్టి గిద్ద గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కులాలకు అతీతంగా ప్రతి కులానికి చెందిన యువత ముందుకు రావాలని అందరూ కలిసికట్టుగా ఉంటేనే మనము ముందుకు వెళ్తామని ఫోన్లో కామెంట్లు కాకుండా అందరం కలిసి పనిచేస్తేనే బాగుంటుందని తెలిపారు మాజీ శాసనసభ్యులు కె ఎస్ రత్నం విగ్రహాన్ని ఇప్పించడం చాలా సంతోషకర విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో. బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్, రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బేగారి గాలయ్య, వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్, విష్ణువర్ధన్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు హరి గౌడ్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బిజెవైఎం మండల అధ్యక్షుడు హరి గౌడ్ తండ్రిని పరామర్శించిన

## మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం



నవాబుపేట్ మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి జె వైఎం మండల అధ్యక్షులు. వారి తండ్రికి అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హాస్పిటల్ చికిత్స తీసుకున్నారు. హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న వారిని చేవెళ్ల మాజీ శాసనసభ్యులు. కె.ఎస్.రత్నం వెళ్లి పరామర్శించారు. మరొకసారి వెళ్లి సెకండ్ ఒపీనియన్ డాక్టర్ దగ్గర తీసుకొని మంచి ట్రీట్మెంట్ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. బిజెపి మండల అధ్యక్షులు. చంద్రకాంత్ మండల ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి. రాష్ట్ర ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి. ఎస్సీ సెల్ మోర్చా జిల్లా అధ్యక్షులు బి. గాలయ్య. చిట్టి గిద్ద సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు. సారా జగన్. రమేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఈరావత్రి రాజశేఖర్ కుటుంబ సమేతంగా వేములవాడ. కొండగట్టు దర్శనం

నీలగిరి వార్త

ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్,ఈరావత్రి రాజశేఖర్ వేములవాడ రాజన్న, జగిత్యాల జిల్లా కొండ గట్టు అంజన్న లను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆర్మూర్ నియోజక వర్గం ప్రజలపై తమరి ఆశీర్వాదాలు చల్లని చూపు చూడాలని,వర్షాలు కురవక రైతులు,ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రజలు ఆనందంగా ఉండాలి ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా నిర్వహించారు, పూజ కార్యక్రమంలో రాజశేఖర్ భార్య సునితమ్మ, కూతురు చిట్టెమ్మ,కుమారుడు సిద్దార్థ (రాయుడు),తమ్ముడు సలాఖ జీవన్ కుటుంబం వారి శ్రీమతి, కూతురులు పాల్గొన్నారు



# గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## నూతన అధ్యక్షులుగా శనిగరపు మల్లేష్

నీలగిరి వార్త

స్థానిక ఫోటో భవన్ లో అసోసియేషన్ ఎన్నికలు పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి ఎన్నికలను ఎన్నికల అధికారులుగా బైరం సతీష్, ఎలగందుల శ్రీనివాస్, ఎండి మహబూబ్, కొడిపెల్లి వాసు రావు, కసిఓజ్జుల నరసింహ చారి ఉండగా18 ఓ్ల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల విజయ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ఉదయ్ కుమార్ తదితరులు పరిశీలకులుగా వ్యవహరించారు.

ఈ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతిరోజు అసోసియేషన్ సభ్యుల సమస్యల కోసం కృషి చేస్తానని గెలిచిన అభ్యర్థులు హామీ ఇవ్వడం జరిగింది.

# ఆలూర్‌లో ఎస్ఐఆర్ ప్రత్యేక డ్రైవ్

## పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ,తహసీల్దార్ రమేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాయన్న....

నీలగిరి వార్త

ఆలూర్ మండలంలోని ఆలూర్, దేగాం, రామచంద్రపల్లి, గుత్ప గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రత్యేక డ్రైవ్‌ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్ రమేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాయన్న ఆదివారం పరిశీలించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను తనిఖీ చేసి, బీఎల్‌వోలు చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ, ఓటరు వివరాల నమోదు, సవరణ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడి ఓటు ఎంతో విలువైనదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు, బీఎల్‌వోలు ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తూ ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా విధులు నిర్వర్తించాలని ఆమె ఆదేశించారు.తరువాత తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల



సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడంలో బీఎల్‌వోలు, బీఎల్ఏ ఏజెంట్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీపీఓ అజయ్, సప్తగిరి, గ్రామ పంచాయతీ కారోబార్ సంతోష్, బీఎల్‌వోలు, బీఎల్ఏ ఏజెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫేక్ డిగ్రీలు.. 3 వేల మంది టీచర్ల తొలగింపు!

నీలగిరి వార్త

బీహార్ లో నకిలీ సర్టిఫికేట్లు, ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా ఉద్యోగాలు పొందిన దాదాపు 3 వేల మంది ఉపాధ్యాయులను విధుల్లోంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 2006 నుంచి 2015 మధ్య కాలంలో జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై విజిలెన్స్ బ్యూరో సుదీర్ఘ దర్యాప్తు చేపట్టింది. విజిలెన్స్ అధికారులు సమర్పించిన సమగ్ర నివేదిక ఆధారంగానే ప్రభుత్వం ఈ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. కేవలం ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా, సదరు ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించింది. ఇప్పటికే ఈ స్కామ్తో సంబంధం ఉన్న పలువురిపై ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.తప్పు చేసిన వారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, అక్రమ మార్గాల్లో ఉద్యోగాలు సంపాదించి, ఇన్నేళ్లుగా ప్రభుత్వ ఖజానా నుంచి వారు పొందిన జీతాలు, గౌరవ వేతనాలను వదిలేయకూడదని ప్రభుత్వం భావిస్తోంది. ఇంతకాలం వారు తీసుకున్న వేతన సొమ్ము మొత్తాన్ని వడ్డీతో సహా రికవరీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయం విద్యాశాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది.



# బిజిగిరిషరీఫ్ దర్గా కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్

నీలగిరి వార్త :




జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకేషావ్ అలీ రహమతుల్లాహ్ అల్హై దర్గా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం రోజున స్థానిక గెస్ట్ హౌస్ లో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో మొహమ్మద్ ఆఫ్జలుద్దీన్, మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ పాల్గొన్నారు. మొత్తం 48 కుటుంబాలకు చెందిన దర్గా ముజావర్ల 48 ఓట్లను బ్యాలెట్ ద్వారా వేయగా.. ఇందులో 27 ఓట్లు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ కు 21 ఓట్లు మొహమ్మద్ ఆఫ్జలోద్దీన్ కు పోలైనవి. 6 ఓట్లతో మొహమ్మద్ తౌఫీక్ హుసేన్ గెలుపొందినారని ఎన్నికలు నిర్వహించిన మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు ఉంటుందని. దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, దర్గాను అభివృద్ధి చేయాలని, దర్గాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని దర్గా ముత్తవల్లి మహమ్మద్ అక్బర్ అలీ కోరారు. ఈ సందర్భంగా పలువురు మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దర్గా ముజావర్లు మొహమ్మద్ అబ్దుల్ కరీం, షా హుసేన్, ఇమ్రాన్ హుస్సేన్, నయీముద్దీన్, సర్వర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి.. ఒక్క ఫామ్ కూడా మిస్ కాకూడదు

## హాస కొత్తూర్‌లో అదనపు కలెక్టర్ భుజంగరావు క్షేత్రస్థాయి పరిశీలన బిఎల్‌వోలకు కీలక ఆదేశాలు

నీలగిరి వార్త :

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదివారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్యుమరేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని,ఒక్క ఫామ్ కూడా మిస్ కాకుండా శాతవంతంగా నమోదు పూర్తి చేయాలని బిఎల్‌వోలకు సూచించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం.నరేష్,గ్రామ సర్పంచ్ నలిమేల రేవతి గంగారెడ్డి,ఆర్ఐ శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య,జీపీఓ శ్రీకాంత్,వార్డు సభ్యుడు కుందేటి శ్రీనివాస్,బిఎల్ఓ లు,ఐకేపీ సీసీ అలేఖ్య, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



# 5 గ్రామాలలో ముమ్మరంగా 'సర్'

నీలగిరి వార్త

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండలం లోనున్న 5 గ్రామాలలో ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదేశాల మేరకు 184,185,186, 187,188,195, 196, 197 బూత్ లలో ఆ గ్రామాల ఇంచార్జ్ ఏ. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా

## మీసాల ప్రకాష్ ప్రమాణ స్వీకారం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీ కమ్యూనిటీ హాల్‌లో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా మీసాల ప్రకాష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బైరెడ్డి బుగ్గారెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇస్తున్నామని, అందులో భాగంగానే మీసాల ప్రకాష్‌కు గ్రంథాలయ చైర్మన్ పదవి అప్పగించామని తెలిపారు. ఈ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రత్యేక శ్రద్ధతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ చేసిన కృషి ఎంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, స్మశాన వాటికల అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టామని చెప్పారు. ప్రజల మధ్య నిత్యం ఉంటూ డివిజన్లలోని సమస్యలను గుర్తించి కొండా మురళీధర్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో గోపాల నవీన్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయనకు రాష్ట్ర స్థాయి పార్టీ పదవి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖ ద్వారా రాష్ట్రంలోని ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, బాసర నుంచి భద్రాచలం వరకు వందల కోట్ల రూపాయలతో ఆలయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మేడారం మహాజాతర అభివృద్ధికి రూ. 250 కోట్లు వెచ్చించామని, కృష్ణా పుష్కరాలు, గోదావరి పుష్కరాల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రానున్న గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక కార్పొరేటర్ స్థానాలు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ, తాను 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం నుంచి టీపీసీసీ కార్యదర్శి వరకు వివిధ బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కడానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, రాజ్యసభ సభ్యులు వేము నరేందర్ రెడ్డి కి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి దొంతి మాధవ రెడ్డి కి కె ఆర్ నాగరాజు గారికి మామిడాల యశస్విని రెడ్డి కి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్‌లకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ కే సముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాజీ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కలువాల నవనితరావు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అంబరీష్ మాజీ కార్పొరేటర్లు వస్కుల బాబు, జారతి రమేష్ బాబు, పల్లం రవి, సోమిశెట్టి ప్రవీణ్, దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేష్, చింతకుల అనిల్, కావేటి కవిత, బాలినేని సురేష్, గుండు పూర్ణచందర్, నాగపూరి కల్పనా, కతేరశాల వేణు, కేడల పద్మతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాణాపురం ఎస్ఎస్‌సీ-2002 సహపాఠులు

## స్నేహబంధానికి నూతనోత్సాహం.

ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 12.

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన ఎస్ఎస్‌సీ-2002 బ్యాచ్ విద్యార్థులు ఖమ్మంలోని న్యూ కావేరి రెస్టారెంట్‌లో ఆదివారం నిర్వహించిన క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్ కార్యక్రమంలో ఆప్యాయంగా కలుసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై సమావేశమైన సహపాఠులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరినొకరు కుటుంబ సభ్యులతో పరిచయం చేసుకుని, తమ ప్రస్తుత జీవన విశేషాలు, ఉద్యోగాలు, కుటుంబ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కృతజ్ఞతతో స్మరించుకుంటూ, విద్యార్థి దశలో జరిగిన సరదా సంఘటనలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేసి, గ్రూప్ ఫొటోలు దిగుతూ ఈ అపురూప కలయికను చిరస్మరణీయంగా మార్చుకున్నారు. ఇలాంటి స్నేహ సమ్మేళనాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ పరస్పర సహకారం, స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని సహపాఠులు నిర్ణయించారు. ఈ కార్యక్రమం అందరికీ మధుర జ్ఞాపకాలను మిగుల్చింది.



# ఆదిరెడ్డికి అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పౌర సంబంధాల అధికారిగా (పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డికి ఈ నెల 25, 26 తేదీలలో పుదుచ్చేరిలో నిర్వహించనున్న నాలుగవ అంతర్జాతీయ మహిళా అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అవార్డు స్వీకరించేందుకు ఆహ్వానం అందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి సదస్సులో కళాశాల అధ్యాపకుడు పాల్గొనడం కళాశాలతో పాటు కాకతీయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. ఇటీవల అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పరిశోధనా పత్రం (బెస్ట్ పేపర్) అవార్డు అందుకున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి విద్యా, పరిశోధన, జర్నలిజం, పౌర సంబంధాల రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పుదుచ్చేరి అంతర్జాతీయ సదస్సులో పాల్గొని అవార్డు స్వీకరించనున్న సందర్భంగా ఆయనకు కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# సంచార జాతుల అభ్యున్నతికి పాటుపడాలి

## ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 12:

సమాజంలోని సంచార తెగలు జాతుల వారు ఎంతో వెనుకబడి ఉన్నారని వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అలా శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సంచార తెగల సంక్షేమ సమితి తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో స్థానిక మామిళ్ళగూడెంలోని ఆర్ఎస్ఎస్ మాధవ నిలయంలో " ఆదివారం విద్యార్థిని - విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పీటల స్వర్ణకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార తెగల జాతుల వారు సమాజంలో ఎంతో వెనుకబడి ఉన్నారని అన్నారు. విద్యారంగంలో మరింతగానో వెనుకబడి ఉన్నారన్నారు. ఆ జాతి విద్యార్థినీ విద్యార్థులను అన్ని రంగాలను తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ సంచార తెగలకు చెందిన విద్యార్థుల విద్యా వికాసానికి, వారి సంక్షేమానికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని, సమాజంలో వారి ఉన్నతికి అందరూ చేయూతనందించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలను బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం విభాగ సంచాలకులు గుమలాపురం ముత్తయ్య, సంచార తెగల సంక్షేమ సమితి ప్రచారక్ సువీర్ జి, కన్వీనర్ సిద్ద రాఘవేంద్ర, కో-కన్వీనర్ రెండు శంకర్, సమితి ప్రముఖ నాయకులు మరియు ప్రతినిధులు కె లక్ష్మీనారాయణ, చెవ్వ చిత్తరంజన్, మిట్టపల్లి చిరంజీవి, ఆవుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలిరావాలి

## మంత్రి కొండా సురేఖ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించనున్న 'సే నో టు డ్రగ్స్' 2కే అవగాహన ర్యాలీ పోస్టర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మీడియా, విద్యాసంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. సామాజిక బాధ్యతతో టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలపై నిరంతర అవగాహన ద్వారానే యువతను రక్షించగలమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు జర్నలిస్టులు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 23న నిర్వహించే 2కే ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర, జిల్లా నాయకులు వేణు , నగేష్ గౌడ్ , నరేష్ గౌడ్ , వరంగల్ జిల్లా కమిటీ ఈద శ్రీనాథ్




# కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమష్టిగా పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండలాల వారిగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ డాటాను పరిశీలించారు. సర్ కార్యక్రమం పై అప్రమత్తంగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతం చేయడాన్ని పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఓటర్లు అవసరమైన దరఖాస్తులు సకాలంలో సమర్పించేలా సహకరించాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఒక్క అర్హుడూ ఓటరు జాబితాకు దూరం కాకుండా పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాలని అన్నారు.



# కలెక్టరేట్ ఎదుట నేడు టీడబ్ల్యూజేఎఫ్ నిరసన

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు ఇవ్వాలి

## అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

## జర్నలిస్టులు తరలి రావాలి

## జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, జూలై 12:

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టే నిరసనను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికి మాత్రమే అక్రిడిటేషన్ ల జారీ సరికాదని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు పాసులతో పాటు కొత్త మెట్రో పాసులను ఉచితంగా జారీచేయాలని కోరారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలన్నీ పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈనెల 4న రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాలకు అనుగుణంగా జూలై 13న సోమవారం ఉదయం 11 గంటల నుంచి కలెక్టరేట్ వద్ద నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుంచి కూడా పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలాల్సిందిగా కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన కవిత మధుసూదన్ రెడ్డి

నీలగిరి వార్త

:మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు చిన్న నర్సన్న కుమారుడు శేఖర్, సుజాతల వివాహానికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# ప్రాణాపాయంలో గురుపత్ని

**దాతలు స్పందించండి ఓ నిండు జీవితాన్ని నిలబెట్టండి!**

**బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్ యశోదలో పోరాటం..**

**వారానికి 2.20 లక్షల ఇంజెక్షన్..**

**18 వారాల పాటు చికిత్స**

**చేతులెత్తి వేడుకుంటున్న హిందీ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కుటుంబం!**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 12 :

అక్షరాలు నేర్పి ఎందరో భవితను తీర్చిదిద్దే ఒక గురువు.. నేడు తన భార్య ప్రాణాలను కాపాడుకోవడానికి సమాజం వైపు దీనంగా చేతులెత్తి వేడుకుంటున్నారు. కాలం విసిరిన విధి వంచనకు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. తన అర్ధాంగిని బతికించుకోవడానికి ఆ ఉపాధ్యాయుడు పడుతున్న ఆరాటం, కన్నీటి వేడుకోలు ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గద్దపాటి శ్రీనివాస్ సతీమణి హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో మృత్యువుతో పోరా డుతున్నారు. కరిగిపోతున్న ఆశలు.. భారమ వుతున్న వైద్యంఆమె ప్రాణాలు నిలవాలంటే అత్యంత ఖరీదైన వైద్యం అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. ప్రతి వారం సుమారు రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) విలువైన ఇంజెక్షన్‌ను, వరుసగా 18 వారాల పాటు ఇవ్వాల్సి ఉందని వైద్యులు తెలిపారు. అంటే కేవలం ఇంజెక్షన్ల కోసమే దాదాపు 40 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. ?ఒక సాధారణ ప్రభుత్వ ఉపాధ్యాయుడైన శ్రీనివాస్, తన సతీమణి ప్రాణాలను దక్కించుకోవడానికి తన శాయశక్తులా ప్రయత్నించారు. ఉన్నదంతా ధారపోశారు. కానీ, ఊహించని విధంగా వచ్చిపడిన ఈ భారీ వైద్య ఖర్చులను భరించడం ఆయన శాతానికి మించిపోయింది. చికిత్స మధ్యలో ఆగిపోతే ఏమవుతుందోనన్న భయం ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది. మీరు ఇచ్చే ప్రతి రూపాయి.. ఒక నిండు ప్రాణానికి సంజీవని!"నా శాయశక్తులా ప్రయత్నించాను.. కానీ ఈ ఖర్చు నా శక్తికి మించింది. నా భార్యను కాపాడుకోవడానికి దాతల ఆర్థిక సాయమే శరణ్యం. ఈ క్లిష్ట సమయంలో మా కుటుంబానికి అండగా నిలిచి, చేతనైన మేరకు సహాయం అందించి నా భార్యకు పునర్జన్మ ప్రసాదించండి" అని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కన్నీటి పర్యంతమవుతూ వేడుకుంటున్నారు. ?మనుషుల మధ్య దూరం పెరిగినా, మానవత్వం ఇంకా చావలేదని నిరూపించాల్సిన సమయం ఇది. మీరు అందించే సహాయం చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదు.. మీ మంచి మనసుతో ఇచ్చే ప్రతి వంద రూపాయిలు కూడా ఆ కుటుంబానికి కొండంత అండగా మారుతాయి. ఒక నిండు జీవితాన్ని కాపాడటానికి, ఒక గురువు సంసారాన్ని



నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని శ్రీనివాస్ స్నేహితులు, సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.?సహాయం చేయదలచిన వారు క్రింది నెంబర్‌కు గూగుల్ పే లేదా ఫోన్ పే చేయగలరు :
?ఫోన్ పే / గూగుల్ పే / యుపిఐ నెంబర్: 99516 60789
?పేరు : గద్దపాటి శ్రీనివాస్

# ఎంపీ వద్దిరాజుకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఘన సన్మానం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూలై 12:

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ నేతగా నియమితులైన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను టీయూడబ్ల్యూజే (హెచ్-143) టీజేఎఫ్ జిల్లా నాయకత్వం ఆదివారం ఖమ్మం బురహాన్‌పురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించింది. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన జర్నలిస్టు నాయకులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ, పేదల పెన్నిధిగా గుర్తింపు పొందిన రవిచంద్ర రాజకీయాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్లమెంటరీ పార్టీ నేతగా ఆయన నియామకం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కీలక పదవులు చేపట్టి ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, తనను అభినందించేందుకు వచ్చిన టీజేఎఫ్ జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ గొంతును మరింత బలంగా వినిపించేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల మధ్య వారధిగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, జిల్లా బ్యూరోలు హరీష్ రాజు, మందుల ఉపేందర్, వనం నాగయ్య, అమరవరపు కోటేశ్వరరావు, యలగందుల జగదీష్, బండారి శేఖర్, బిక్కి గోపి, సాయి (స్వతంత్ర), సాయి (ఎన్‌టీవీ), కూరపాటి నరేష్, పులి శ్రీనివాస్, నల్లమోతు శ్రీనివాస్, ఎస్వీ రెడ్డి, రామకృష్ణ, మురళి, ఉదయం కోటేశ్వరరావు, నాగశేఖర్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, యాదగిరి, రేపాటి యాదగిరి, జీవన్ రెడ్డి, కెమెరామెన్లు సుధాకర్, నాగేంద్రబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పరవళ్ళు రైతుల ముఖంలో చిరునవ్వు

**సీతారామ తో తీరిన సాగునీటి చింత**

**మంత్రి తుమ్మల ఆదేశాలతో ఎదుళ్ల వాగు నుండి జలగం వెంగళరావు ప్రాజెక్టుకి నీటి విడుదల**

అన్నపురెడ్డిపల్లి, జులై 12, నీలగిరి వార్త న్యూస్:

సీతారామ తో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు సాగునీటి చింత తిరనుంది, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ నుండి ఎదుళ్ల వాగు మీదుగా సీతాయిగూడెం సమీపంలో ఉన్న జలగం వెంగళరావు ప్రాజెక్టుకు నీరు విడుదల చేయడం జరిగింది, ఇన్నాళ్లుగా గోదావరి చెంతనే ఉన్న.. సాగునీటి వెతలు మాత్రం రైతాంగాన్ని వెంటాడుతున్న విషయం తెలిసిందే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి కాల్వ నిర్మాణాన్ని సైతం వేగంగా పూర్తి చేయించేందుకు తీవ్రంగా శ్రమించారు, ప్రస్తుతం ఆయకట్టుకు నీళ్ళు అందించేందుకు ,ప్రత్యేక చొరవ తీసుకొని నీటిని విడుదల చేసినందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి స్థానికంగా ఉన్నటువంటి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు,






# ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజలలో పాల్గొన్నా

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నీలగిరి వార్త

అమీర్ పేట లోని శ్రీ లక్ష్మీ దుర్గ సోన బాయమ్మ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, గులాబ్ సింగ్ గోపీలాల్ చౌహాన్, గోసుల సత్యనారాయణ, రాజు తదితరులు ఉన్నారు.



# రెడ్డి కార్పొరేషన్‌కు తక్షణమే పాలకవర్గాన్ని నియమించాలి

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నాగర్తి చంద్రారెడ్డి

నీలగిరి వార్త

కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో రెడ్డి ఐక్యవేదిక నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక పేద రెడ్డి కుటుంబాలకు సంక్షేమ పథకాలు, రుణాలు,అందించాలి,నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరిక తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 16 కార్పొరేషన్లలో రెడ్డి కార్పొరేషన్‌ను చేర్చడం స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, ఇప్పటి వరకు కార్పొరేషన్‌కు చైర్మన్, పాలకవర్గాన్ని నియమించకపోవడం సమంజసం కాదని రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి సదాశివ నగర్ మాజీ మండల అధ్యక్షులు కొప్పుల గంగారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సంఘ సమావేశానికి ముఖ్యఅతిథిగా రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నాగర్తి చంద్రారెడ్డి. జిల్లా కమిటీ పెద్దల సమక్ష ములో రెడ్డి ఐక్యవేదిక నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న సదాశివ నగర్ నూతన పాలకవర్గాన్ని సదాశివ నగర్ రెడ్డి సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు , అనంతరం రాష్ట్ర రెడ్డి సంఘ అధ్యక్షులు నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. విద్య, వైద్యం, ఉపాధి, స్వయం ఉపాధి కోసం అవసరమైన రుణాలను కార్పొరేషన్ ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం రెడ్డి సంఘాల జిల్లా అడక్ కమిటీ అధ్యక్షులు జుక్కంటి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ (జుబొా) రిజర్వేషన్‌ను పేద రెడ్డి యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెడ్డి అంటే కేవలం వ్యాపారి కాదని, కష్టపడి శ్రమించే రైతు అనీ విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే చైర్మన్, పాలకవర్గాన్ని నియమించి నిధులను, విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా, రెడ్డి



సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు చేపట్టి హక్కుల కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కే. రాజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో రెడ్డి సంఘాలు ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా పేద రెడ్డి కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సదాశివనగర్ మండల అధ్యక్షులు డాక్టర్ ఎర్రవాటి లింగారెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి 13 గ్రామాల రెడ్డి సంఘాల పెద్దలు మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల రెడ్డి సంఘాలను కలుపుకొని మండలంలోని రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తానాని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో , రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నాగర్తి చంద్రారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి, కొప్పుల, గంగారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ,మోతే రాంరెడ్డి, జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ జుక్కంటి మోహన్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ కన్వీనర్ ,బాణాల మల్లారెడ్డి, జిల్లా ట్రెనర్ ,కందడి, ప్రవీణ్‌రెడ్డి, సదాశివ నగర్ మండల అధ్యక్షులు ఎర్రవటి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, బాణాల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు బద్దం రాజిరెడ్డి, ఏనుగు, జైపాల్‌రెడ్డి, కార్యదర్శి ఆకిటి, మహేందర్‌రెడ్డి, కోశాధికారి మర్కంటి జగన్‌రెడ్డి, ఆలకొండ శ్రీనివాస్‌రెడ్డి, ఏలేటి సంజీవరెడ్డి, సదాశివనగర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు లింగారెడ్డి, రెడ్డి సంఘాల కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ లో 'సర్' ప్రక్రియ

నీలగిరి వార్త

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో ఆదివారం 'సర్' ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ల బిజిటలైజేషన్ వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శరత్, బి ఎల్ ఓ లక్ష్మి లతోపాటు స్థానిక నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ ఫర్టిలైజర్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**యూరియా కోసం మీ సేవలో బుకింగ్ చేయించి మరో రూ.10 వసూలు చేయడం సిగ్గుచేటు**

**రైతులపై అదనపు ఆర్థిక భారం మోపడం తక్షణమే నిలిపివేయాలి**

**తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి, చెల్పూరి రాము**

నీలగిరి వార్త

వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో, సులభంగా అందించాల్సిన ప్రభుత్వం, ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్‌ను తప్పనిసరి చేసి, మీ-సేవ కేంద్రాల్లో బుకింగ్ కోసం రైతుల నుంచి అదనంగా రూ. 10 వసూలు చేయించడం అత్యంత దుర్మార్గమైన, రైతు వ్యతిరేక చర్య అని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము తీవ్రంగా విమర్శించారు. ఆదివారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఇప్పుడు యూరియా బుకింగ్ పేరుతో మరో ఆర్థిక భారం మోపడం సిగ్గుచేటన్నారు. యూరియా కొనుగోలు చేయడానికి కూడా రైతులు మీ సేవ కేంద్రాలకు వెళ్లి బుకింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మీ-సేవ కేంద్రాలకు వెళ్లేందుకు రైతులు సమయం, ప్రయాణ ఖర్చు భరించాల్సి వస్తోందని, అదనంగా బుకింగ్ కోసం రూ. 10 చెల్లించాల్సి రావడం రైతులపై అనవసరమైన భారం అని పేర్కొన్నారు. సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, పొడవైన క్యూలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతికత పేరుతో రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం కాకుండా, సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు, గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.



**తెలంగాణ రైతు సంఘం డిమాండ్లు**

ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. మీ-సేవ కేంద్రాల్లో బుకింగ్‌ను తప్పనిసరి చేయడం, దానికి రైతుల నుంచి రుసుము వసూలు చేయడం నిలిపివేయాలి. రైతులకు సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు, గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియా అందించాలి. అన్ని ఎరువుల కేంద్రాల్లో తగినంత యూరియా నిల్వలు ఉంచి కొరత లేకుండా చూడాలి. రైతులపై అనవసరమైన ఆన్‌లైన్ నిబంధనలు, అదనపు ఆర్థిక భారాలను వెంటనే తొలగించాలి. ప్రభుత్వం ఈ రైతు వ్యతిరేక విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్పూరి రాము ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రూ.63 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి

నీలగిరి వార్త

రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 73 మంది అనారోగ్య బాధితులకు మొత్తం రూ.63 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి త్వరితగతిన సహాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



## అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయండి-

### మేరుగు చంద్రయ్య అఖిల భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర నాయకులు

నీలగిరి వార్త

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలోని సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమాక్రసీ కార్యాలయంలో పి.వై.ఎల్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈనెల 19తారీకున ఎన్.టి.పి.సి లో జరుగు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు మేరుగు చంద్రయ్య గౌడ్ , పి.వై.ల్ నాయకులు అరుమూళ్ళ తిరుపతి లు హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ పర్కాల నాగన్న ఖమ్మం జిల్లా లోని రాజారాం గ్రామంలో నిరుపేద కల్లుగీతా కార్మిక కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా పాలేరు నుండి పార్టీ రాష్ట్ర నాయకునిగా, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా, కార్యదర్శి గా ఎదిగాడని, దాదాపు ఐదు దశాబ్దాలుగా అనేక నిర్బంధాలు, చిత్రహింసలు ఎదురైన రైజ్యానికి లొంగకుండా తుది స్వాసవరకు నూతన ప్రజాస్వామిక విప్లవం, సమ సమాజ స్తాపన కోసం ప్రజల్లో చైతన్యం నింపడాని తన ఆటా, పాట ద్వారా అరుణోదయ నాగన్న గా పేరొందాడాని, నాగన్న ఆశయసిద్ధికై యువత ముందుండి పోరాడాలని, ఇందుకై ఈనెల 19న ఎన్టిపిసీ ఐఎఫ్టీయు ఆఫీస్ ముందు జరుగు



సంతాపసభకు జిల్లా వ్యాప్తంగా అదిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు మెరుగు చంద్రయ్య గౌడ్, పి.వై.ఎల్ నాయకులు రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల తిరుపతి, ఈదునూరి బాబు, దూలం సతీష్, నల్లతీగల రమేష్, బండి సతీష్, బండి శ్రావణ్, కోడిపుంజుల శ్రావణ్, పి క్రాంతికుమార్, ఎ రాకేష్, రాము, పెద్దంపేట్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోడిపుంజుల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ధర్నా సీఎం దిష్టిబొమ్మ దహనం

నీలగిరి వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారో నిర్వహించారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి శనివారం బిఆర్ఎస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ నుండి నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకురావడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని అయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై తప్పు ఆరోపణలు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గుడిసెల నరసింహ గౌడ్, టేకుర్ల సాయిలు, మొగులయ్య, శ్రీనివాస్ రాజు, భాస్కర్, అత్తరు భూమయ్య, వెంకట్, బాబు, శేఖర్, సాయిలు, శ్రీనివాస్ గౌడ్, కుమార్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాబాయ్ బాయ్ బాట ముగిసింది

టిఫిన్ చేద్దామా అనుకుంటూ ముచ్చటిస్తున్న
టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత
హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోషిక అశోక్ తో కలిసి
టిఫిన్ చేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణను ముచ్చటిస్తున్న బాబాయ్ కవిత
ఇద్దరి టిఫిన్ సంభాషణపై గాండీవం ప్రత్యేక ఫోకస్

నీలగిరి వార్త

సింగరేణి సుదీర్ఘ చరిత్రలో నా భూతో నా భవిష్యత్ అనే విధంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి హెచ్ ఎం ఎస్ గౌరవ అధ్యక్షురాలు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జేబీసీసీఐ సభ్యులు రియాజ్ అహ్మద్ తో కలిసి సింగరేణిలోని 11 రీజియన్లలో ఉండే ఎస్ఎంఎస్ నాయకత్వం కార్యకర్తలతో మమేకమై నిర్వహించిన భాయి బాట 11 శనివారంతో ముగిసింది అనంతరం కాస్త ఊరట కలిగిన కల్వకుంట్ల కవిత ఎప్పుడు సపోర్ట్ చేస్తూ కార్యకర్తలను సమయత్వం చేస్తూ ముందుండి పోరాటే లాగా తీర్చిదిద్దిన గోశికశక్తి కొత్తగూడెంలో టిఫిన్ చేస్తూ మాట్లాడుకుంటున్న సంభాషణ పలువురిలో ఆసక్తి కల్పించింది ఏమిటా ఆసక్తి అని ఒకసారి ఆలోచిస్తే బై బాట పూర్తయింది వచ్చే మాట ఏంటంటే సింగరేణిలో హెచ్ఎంఎస్ గుర్తింపు సంఘముగా గెలుపొందడం రెండవది కోల్బెల్ట్ ఏరియాలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎక్కువ మందిని గెలిపిస్తూ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయడం లక్ష్యంగా ఆ టిఫిన్ తినుకుంటూ మాట్లాడుతున్న తీరు పట్ల అనేక రకాల ప్రశ్నోత్తరాలు వెల్లి విరుస్తున్నాయి ఆ ప్రశ్నోత్తరాలు అన్నిటికి సమాధానం గాండీవం చెప్తుంది ఒకే ఒకటి అదే అధికారం అదే ఆనందం అది మనందరం కలిసి బాయి బాటను ఎలాగైతే విజయవంతం చేసుకున్నమో అలాగే మన లక్ష్యం చేరుకోవడం కోసం మనమంతా కలిసి కృషి చేయాలి బాబాయ్ నీ క్యాడర్ నీ ఆలోచన విధానం నీ నిశ్శబ్ద



నిర్ణయాలు మాకు ఎంతగానో నచ్చాయి అన్న రియాజ్ అన్న ఉండడు కలిసి డిస్కస్ చేసుకుంటూ మీ ఆలోచన విధానాన్ని సింగరేణి వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మన టిఆర్ఎస్ పార్టీ నాయకులలో కార్యకర్తలలో మహిళల్లో అభిమానుల్లో ప్రేరేపించి ముందుకు సాగుదాం బాబాయ్ ఇక బాయి బాటకు సెలవు మీ ఇంటికి నీవేలు నా ఇంటికి నేను వెళ్తా త్వరలో అందరం మళ్ళీ కలుద్దాం ఒక ప్రణాళిక బద్ధంగా గుడ్ బాయ్

## మోండా డివిజన్ ఆదయ్య నగర్ లో గల శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి కి కుంభాభిషేకం

నీలగిరి వార్త

మోండా డివిజన్ ఆదయ్య నగర్ లో గల శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి కి కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కుంభాభిషేకం, పూజలకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ నిర్వాహకులు ఘంట సంజయ్, సందీప్, సతీష్, ప్రజయ్, నాయకులు రాములు, ప్రమోద్ కుమార్, దేవానంద్, రజనీకాంత్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



## పెద్దపల్లిలో వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

నీలగిరి వార్త

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం ఆదివారం నాడు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా పెద్దపల్లి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు ఆలయాన్ని సందర్శించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని,ఇలాంటి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**ఘనంగా బోనాల ఊరేగింపు--ప్రజాప్రతినిధుల హాజరు**

మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై జ్యోతులతో కూడిన బోనాలను ఎత్తుకుని మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. పట్టణమంతా భక్తి నినాదాలు,పోతురాజుల నృత్యాలతో మారుమోగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,స్థానిక కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,భారీ సంఖ్యలో



కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ముదిరాజ్ సంఘం సభ్యులు,కుల పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా,విజయవంతంగా సాగడం పట్ల ఆలయ కమిటీ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నీలగిరి వార్త

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని బొర్గి సర్దార్ తాండ లో ఆదివారం రోజున నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాండ కు చెందిన లబ్ధిదారులు అయిన గోదావరి, ఆమె భర్త రతిరాం దంపతుల నూతన గృహప్రవేశ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తండాల అభివృద్ధికి తాము నిరంతరం కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. నూతన గృహంలో గోదావరి-రతిరాం కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండ సర్పంచ్ స్వరూప్ చాంద్,ఉప సర్పంచ్ భరత్,గురుదాస్,బోర్గి సర్పంచ్ సుభాష్,బాబు పటేల్,బలరామ్, మల్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తాండ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## "సింగరేణి లో మెడికల్ బోర్డు సాధన కోసం నిరవధిక నిరహార దీక్ష:

### హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ సభ్యులు రియాజ్ అహ్మద్"

నీలగిరి వార్త

సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం జూలై 20వ తేదీన రామగుండంలో కుటుంబ సభ్యులతో కలిసి 'వంటావార్పు - నిరవధిక నిరాహార దీక్ష' చేపట్టనున్నట్లు హెచ్ఎంఎస్ తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రకటించారు. కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో ఇటీవల చేపట్టిన 'బాయి బాట' కార్యక్రమం 100% విజయవంతమైందని వారు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు:**

. మెడికల్ బోర్డ్ కొనసాగింపు మరియు మారుపేర్ల (అలియాస్ నేమ్స్) సమస్యల తక్షణ పరిష్కారం. టెన్త్ పాస్ కాలేదనే సాకుతో ఆపిన వారసత్వ ఉద్యోగాల మంజూరు. "సొంతఇంటిపథకం" కింద హౌసింగ్ బోర్డ్ సొసైటీ ఏర్పాటు మరియు పారదర్శక ప్రమోషన్ పాలసీ అమలు.

**ముఖ్య అంశాలు:**

1 అనుబంధ సంఘాలపై విమర్శలు:లిలి కార్మికుల పక్షాన నిలబడాల్సిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు యాజమాన్యానికి, అధికార పార్టీకి బ్రోకర్లుగా మారారని హెచ్ఎంఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రధాన సమస్యలను పక్కనపెట్టి, 40 డిమాండ్లతో వారు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు

. తాడిచెర్ల-2 విజయం: ప్రైవేట్ వేలంపాటను అడ్డుకుని, తమ నిరంతర పోరాటం వల్లే 'తాడిచెర్ల-2' ప్రాజెక్టు సింగరేణికే దక్కేలా చేశామని గుర్తుచేశారు.



**యాజమాన్యానికి అల్టిమేటం:**

సింగరేణి యాజమాన్యానికి మరో 7 రోజుల సమయం మాత్రమే ఉందని, 20వ తేదీ లోపు మెడికల్ బోర్డుపై అధికారిక ప్రకటన చేయకపోతే కవితక్క నాయకత్వంలో కార్మికులంతా ప్రత్యక్ష పోరాటానికి (హంగర్ స్ట్రైక్) దిగి యాజమాన్యం మెడలు వంచుతామని నాయకులు హెచ్చరించారు. ఫేస్బుక్లలో లో ప్రేక్షకపాత్ర వహించకుండా కార్మికులంతా రామగుండం చేరుకుని దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రియాజ్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ, గోశిక అశోక్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, వెంకట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, కిరణ్ ఆర్ జి వన్ జి-1 చీఫ్ వైస్ ప్రెసిడెంట్, క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ సెక్రటరీ , సతీష్ జాయింట్ సెక్రెటరీ, గోస్క శ్రీకాంత్ సెక్రెటరీ -3, ఎస్.కెవలి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, పిట్ సెక్రటరీలు చందర్, రామ్ చరణ్, మహేందర్, రాజశేఖర్, విష్ణు, రాజేష్ , శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. వేగవంతం చేయండి ఆర్డీవో బన్సీలాల్

నీలగిరి వార్త


కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండల కేంద్రంలో ఆదివారం ఆర్డీవో బన్సీలాల్ పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దమారూర్,దగడపల్లి, అమ్మాయిపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బన్సీలాల్ మాట్లాడుతూ, ఓటరు జాబితాపారదర్శకంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో సమర్పించి, జాబితా సరిదిద్దుకునేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చిన్నంబావి తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దవర్ కురుమూర్తి, శ్రీశైలం,అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నీలగిరి వార్త

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులో గల అశోక్ సాగర్ చెరువు కట్టపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జానకంపేట గ్రామానికి చెందిన ఓ మహిళ ప్రయాణిస్తున్న బైక్ ను వెనుక నుండి వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని, పోలీసులకు సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, వివరాలను సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి పూర్తి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



## అనంతపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన సర్పంచ్ చిలుక బాబు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గత కొన్ని రోజులుగా ప్రజలు 2కి. మీటర్ల దూరంగా ఉన్న ప్రక్క గ్రామం వెళ్లి మినరల్ వాటర్ తెచ్చుకున్న సమస్య పరిష్కారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలోఎన్నో రోజుల పాటు ఎదురు చూసిన గ్రామ ప్రజలకు తీపి కబురు అందించన సర్పంచ్ పాలక వర్గ సభ్యులు వారి అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ కవ్వంపెల్లి కళ్యాణ్ జోగినిపెల్లి ప్రవీణ్ కంబాల సతీష్ కంబాల లక్ష్మి మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ మహిళలు యూత్ నాయకులు గ్రామ ప్రజలు మరియు పెద్దలు పాల్గొన్నారు. ముఖ్యంగా ఇట్టి కార్యక్రమం అనగా స్థల సేకరణ( 3,90,000 రూ.లు.)

**స్థల దాతలు**

1)జాగృతి వివో మహిళా సంఘం రూ. 1,30,0002)పూర్వ వాటర్ ప్లాంట్ సంఘ సభ్యులు రూ. 1,08,000. 3)చిలుక కల్పన బాబు రూ. 1,52,000 షెడ్ నిర్మాణ దాతలు(3,24,000) 1)ఐతం లహరి శ్రీనివాస్రూ. 1,08,0002)కంబాల లక్ష్మి మొగ్గయ్య (6వ వార్డు సభ్యులు)రూ. 1,08,0003)స్వర్గం కవిత యాదగిరి గారు రూ. 1,08,000 మినరల్ వార్ ప్లాట్ మరియు సెటప్ దాత (98,000) 1)సలేంద్ర అంజవ్వ కీ.శే. మల్లేశం రూ. 98,000ఇట్టి నిర్మాణ పనులకు సహకరించిన గ్రామ పెద్దలు, ప్రజలకు సర్పంచ్ చిలుక బాబుకు అనంతపల్లి గ్రామ ప్రజలు తదితరులు కృతజ్ఞతలు తెలిపినారు.












## పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యంలో తాటికొండ లావణ్య ఆరోగ్య పరిస్థితి బాగాలేందున కుటుంబంనికి 5000 నగదు వితరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామానికి చెందిన తాటికొండ లావణ్య నాగరాజు ఆరోగ్య పరిస్థితి బాగాలేందున నిరుపేద కుటుంబనికి చెందిన వారు ఆమె భర్త నాగరాజు కు ఆదివారం రోజున వేములవాడ పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్యర్యం లో 5000 నగదు వితరణ చేయడం జరిగింది పద్మశాలి సేవ సంస్థన్ అధ్యక్ష సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించుటకు పద్మశాలి సేవ సంస్థన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గేంట్యాల రమేష్ సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల బాలరాజు ఉపాధ్యక్షులు చిందం భగవాన్ క్యాషియర్ వేముల గంగాధర్ ప్రచార కార్యదర్శి చిలుక దేవదాస్ డైరెక్టర్లు సేవ సంస్థ కార్యవర్గ సభ్యులు మరియు వాసం రమేష్ కొడం శ్రీనివాస్ లాగిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళన..

**ఎస్ఎస్సీ 1984 బ్యాచ్**

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన 1983--84 విద్యా సంవత్సరపు పదో తరగతి (ఎస్ఎస్సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రేకుర్తిలోని ల్యాంప్స్ ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగింది. పాఠశాల విడిచి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ కలయికలో మిత్రులంతా ఒకే వేదికపై చేరి బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలు, స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు.

?ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, గతంలో 2010లో తొలి సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు గుర్తుచేశారు. అప్పట్లో పాఠశాల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను అందజేసి, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించామన్నారు. మళ్లీ 16 ఏళ్ల అనంతరం రెండోసారి కలుసుకోవడం పాత స్నేహాలను మరింత బలపరిచిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కలయికలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఇకపై ప్రతి ఏటా ఇలాంటి సమావేశాలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించినట్లు తెలిపారు. ?పాల్గొన్నవారు



:ఈ కార్యక్రమంలో తమకు విద్యాబోధ చేసిన ఆర్. వెంకటయ్య టీచర్, కొండలరావు టీచర్, నారాయణరెడ్డి టీచర్ సేవలను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా స్మరించుకున్నారు. గురువుల ఆశీస్సులతో తమ జీవితాల్లో సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్రక్రమంలో బోనాల కిషన్ ఏఎస్పి, మామిడి రమేష్ ఎన్టిపిఏ, కోటేశ్వర్ లేబర్ ఆఫీసర్, జి శ్రీనివాస్, డి ఏ ఓ రాచమల్ల సుగుణాకర్, ఆంజనేయులు, ఉమ్మర అలీ, స్వామి, ఉమాదేవి, వనజ, శాంతా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూరులో133,134 పోలింగ్ బూత్ లలోఓటర్ల నమోదు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, శక్తి కేంద్ర ఇన్చార్జి బొంతల కళ్యాణ్ చంద్ర**

**నీలగిరి వార్తకరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని పోలింగ్ బూత్ 133, 134లలో ఓటర్ల నమోదు( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ శరవేగంగా, పకడ్బందీగా కొనసాగుతుంది. ఆదివారం రోజున ఈ నమోదు ప్రక్రియను బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సదరు పోలింగ్ బూత్ల (శక్తి కేంద్రం) ఇన్ఛార్జి బొంతల కళ్యాణ్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పోలింగ్ బూత్ 133 లో71 శాతం, 134 లో 79 శాతం నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. బిఎల్ఓ అధికారులు గౌరీ , లత లు మ్యాపింగ్ , ఓటర్ నమోదు వివరాలను విజయవంతంగా పూర్తి చేయడానికి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో బిఎల్ఓలు చూపుతున్న చొరవను, ఎన్నికల అధికారుల సమన్వయాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ ప్రక్రియకు సహకరిస్తున్న స్థానిక ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బూత్ లెవల్ అధికారులతో పాటు పౌర సమాజం కూడా ఇందులో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే, వెంటనే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి, దరఖాస్తు ఫారాలను



అందజేయాలని ఆయన సూచించారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి క్షేత్రస్థాయిలో ఆలయంలోని పలు విభాగాలను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని టెంకాయలు కొట్టే ప్రాంతాన్ని పరిశీలించిన ఈవో, అక్కడ భక్తుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. అనంతరం ఆలయ మైక్ ద్వారా ప్రత్యేక ప్రకటన చేయిస్తూ, టెంకాయలు కొట్టేందుకు లేదా ఇతర సేవల పేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే అక్కడ విధుల్లో ఉన్న అధికారులకు లేదా దేవస్థానం కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని భక్తులకు సూచించారు. అలాగే కోడె మొక్కులు చెల్లించే భక్తులకు టెండర్దారులు విక్రయిస్తున్న పచ్చిగడ్డి, అరటిపండ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. వాటి నాణ్యతను నిర్ధారించేందుకు అక్కడే పరిశీలించి, భక్తులకు నాణ్యమైన వస్తువులే అందించాలని సంబంధిత టెండర్దారులకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి దీపారాధన చేసే ప్రాంతాన్ని సందర్శించిన ఈవో, భక్తులు వెలిగించే దీపాల కోసం సహజమైన నెయ్యిని మాత్రమే వినియోగించేలా చూడాలని, ప్లాస్టిక్ లేదా రసాయన పదార్థాలు కలిగిన వస్తువులను ఉపయోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూలైన్లు, భక్తులు సేవల కోసం టికెట్లు పొందుతున్న విధానం, మొక్కుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు అందిస్తున్న సౌకర్యాలపై స్వయంగా భక్తులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు పారదర్శకమైన, సౌకర్యవంతమైన సేవలు అందించడమే దేవస్థానం లక్ష్యమని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు ఎలాటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈఓ ఎల్. రమాదేవి స్పష్టం చేశారు. ఈ







పరిశీలనలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పరిశీలకులు వంశీ మోహన్ ఇతర ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# "సర్ "కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి: చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పోలింగ్ బూత్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లె, మర్రిపల్లి, జయవరం, మల్లారం, హనుమాజీపేట, బొల్లారం, లింగంపల్లి గ్రామాలకు చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రతి ఓటరుకు పూర్తి అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లె, మర్రిపల్లి, జయవరం, మల్లారం, హనుమాజీపేట, బొల్లారం, లింగంపల్లి గ్రామాలకు చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, పార్టీ సభ్యులతో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాకు సంబంధించిన అంశాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. కార్యక్రమం అమలులో అప్రమత్తంగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.









# గ్రానైట్ మాఫియా.

## టి ఏ వై యస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆరోపణ

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న గ్రానైట్ అక్రమ క్వారీల తవ్వకాలు ప్రకృతిని, వ్యవసాయాన్ని, రైతుల జీవితాలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి. పరిమితికి మించి జరుగుతున్న అక్రమ తవ్వకాల వల్ల చెరువులు, కుంటలు, వాగులు పూడిపోతున్నాయి. మరోవైపు గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీల నుంచి వచ్చే వేస్ట్ డస్ట్‌ను చెరువులు, కుంటల్లో పడేయడం వల్ల నీటి నిల్వలు తగ్గిపోయి, భూగర్భ జలాలు కూడా క్షీణిస్తున్నాయి. ఒకప్పుడు నిండుకుండలా ఉండే చెరువులు నేడు బూడిద కుప్పలుగా మారిపోయాయి. రైతులు సాగునీరు లేక పంటలు పండించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలాది ఎకరాల్లో సాగు శాతం తగ్గిపోవడంతో రైతులు అప్పుల బారిన పడుతున్నారు. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, రైతుల జీవన హక్కుపై జరుగుతున్న దాడి.

గ్రానైట్ మాఫియా కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే, రైతులు తమ పొలాలను కాపాడుకునేందుకు పోరాడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి అక్రమ క్వారీలపై ప్రత్యేక దర్యాప్తు జరిపి, పరిమితికి మించి తవ్వకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చెరువులు, కుంటల్లో గ్రానైట్ డస్ట్ పోసినయాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలి. ప్రకృతిని నాశనం చేసి అభివృద్ధి సాధించలేం. రైతుల కడుపు కొట్టి సంపాదించే అక్రమ సంపద సమాజానికి శాపంగా మారుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి కరీంనగర్ జిల్లాలోని అక్రమ గ్రానైట్ క్వారీలను నియంత్రించకపోతే తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ ఉద్యమాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.




# నీళ్లు అడిగితే రక్తం చల్లుతామంటారా? సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చల్మెడ ధ్వజం

అలా మాట్లాడటం సీఎం హోదాకు తగునా?

హన్మాజీపేటలో చల్మెడ ఆగ్రహం

గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అవగాహన లోపంతోనే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, రైతులకు సాగునీరు అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మండిపడ్డారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై సీఎం రేవంత్ రెడ్డి తన హోదాను మర్చిపోయి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు





సాగునీరు ఎప్పుడు అందిస్తారని ఓ విలేఖరి నిన్నటి ప్రెస్ మీట్‌లో ప్రశ్నిస్తే... దానికి సమాధానం చెప్పలేక, కేటీఆర్, హరీష్ రావుల రక్తంతో పంటలను తడుపుతానని సీఎం మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఇవ్వాలని అడిగితే... మమ్మల్ని కోసి, మా రక్తాన్ని పంటలపై చల్లుతానని అనడం ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషేనా అని చల్మెడ లక్ష్మీ నరసింహారావు నిలదీశారు. ఇకనైనా రైతులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని తక్షణమే సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

## - జర్నలిస్టు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అభినందన సభ

నీలగిరి వార్త.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు రామచంద్రపురంలోని బాలాజీ గార్డెన్స్ లో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రటరీ భశ్వేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యుడు మజీద్ అలీలను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల



పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రభాకర్ యాదవ్‌కు, ముఖ్య అతిథిగా హాజరైన అబ్దుల్ బాసిత్‌కు, కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు, సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరు లో ఘనంగా ఆర్య సమాజ్ మహా సమ్మేళనం

నీలగిరి వార్త

పూర్వ నిజామాబాద్ జిల్లా ఆర్య సమాజాల ఆర్య మహాసమ్మేళనం ఇందూరు ఆర్య సమాజం భవనంలో ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు యజ్ఞంతో ప్రారంభమై అనేకమైన ఉద్యమస్ఫూర్తివంతమైన కార్యక్రమాలను చేపట్టారు. పలు తీర్మానాల్ని చేశారు. మూడు నెలల తర్వాత అక్టోబర్ మాసంలో బోధన్ ఆర్య సమాజంలో జిల్లా సమ్మేళనం ఏర్పాటు చేయాలని సర్వసభ్య సమావేశం చేయాలని సంకల్పించింది. రెండవ అంశము ప్రతినెల కామారెడ్డి ఆర్య సమాజంలో చివరి ఆదివారం నాడు కామారెడ్డి క్షేత్ర భాగంలో ఉన్న సమాజాలను చైతన్య పరుస్తూ సత్సంగం నిర్వహించడం. మూడవ అంశము ప్రతి ఆర్య సమాజంలో బాల వాడి కేంద్రాలను నెలకొల్పి శిక్షణ ఇవ్వాలని, వారికి సంధ్యా విధి యోగ నైతిక శిక్షణ మొదలగు అంశాలలో తర్ఫీదు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది. మరో ముఖ్య అంశము ఆర్య వీర్దల్ శాఖ ఏర్పరిచి యువకులలో మంచి సుశిక్షణ ధార్మిక భావాలతో జాతీయ భావాలను నిర్మాణం చేయాలని తీర్మానించడం జరిగింది. ప్రతి నిత్యము శాఖ నిర్వహించాలని కోరింది. శ్రావణమాసంలో ఇంటింటా యజ్ఞాలను చేయాలని, పర్యావరణహితం కోసం చెట్లను నాటాలని, ప్రతి పురోహితుడు యజ్ఞంతోపాటు ఒక మొక్కను నాటాలని తీర్మానించడం జరిగింది. మరో ముఖ్య అంశము శ్రావణి ఉపకర్మతో పాటు ఆర్య సత్యాగ్రహ బలిదాన శ్రద్ధాంజలి ఘటించుట. పాఠశాల సెలవు రోజుల్లో




సదాచార బాలల ప్రశిక్షణ శిబిరాల ద్వారా వ్యక్తి నిర్మాణం చేసే అంశాలను తీర్మానం చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర బాధ్యులు డాక్టర్ ధర్మతేజ, జగన్మోహన్ రెడ్డి, రాజేశ్వర్, ధన్ పాల్ ఆర్య, వివిధ సమాజాల పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి సభకు ఆర్య సమాజ అధ్యక్షులు శ్రీ మాంకాల విజయకుమార్, కార్యదర్శి తిరుమల శ్రీనివాస్ ఆర్య, కోశాధికారి కొత్తపల్లి శ్రీనివాస్, ఇందూరు ఆర్య సమాజ అధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ప్రణవ్ కుమార్, ఆచార్య వేద మిత్ర, యోగ సిద్ధిరాములు, సుదర్శనమణి, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# నుకలమర్రిలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

## వట్టేముల లో అనారోగ్యంతో మృతిచెందిన యువకుడి కుటుంబానికి చల్మెడ సానుభూతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని రెండు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన యువకుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ధైర్యం చెప్పారు. ముందుగా నూకలమర్రి గ్రామానికి చెందిన పొత్తూరి అభిషేక్ (17) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను చల్మెడ పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వట్టెంల గ్రామానికి చెందిన గోలి విష్ణు కిరణ్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చల్మెడ లక్ష్మీనరసింహారావు హామీ ఇచ్చారు ఇచట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు











# ప్రభుత్వాస్పత్రి సబ్ కాంట్రాక్టర్ పేరుతో పెత్తనం,

## కార్మికులపై వేధింపులు, డబ్బుల వసూళ్ల ఆరోపణల, కలెక్టర్ గారు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మద్దెల దినేష్

నీలగిరి వార్త

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో సబ్ కాంట్రాక్టర్‌గా చెప్పుకుంటున్న ఓ వ్యక్తి అతనికి అత్యంత సన్నిహితంగా ఉన్న సూపర్వైజర్ మరియు ఓ మహిళా కార్మికురాలు కలిసి తోటి కార్మికులపై పెత్తనం చెలాయిస్తూ మానసిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయని జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం అయిన మాట్లాడుతూ ప్రభుత్వస్పత్రిలో అధికారిక బాధ్యతలు లేకపోయినా, తామే అన్నీ అన్నట్టుగా వ్యవహరిస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారని, కార్మికులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయన్నారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహించే రోస్టర్ విధానంలో డ్యూటీల కేటాయింపులో పారదర్శకత పాటించకుండా, తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే మంచి డ్యూటీలు కేటాయిస్తూ, మరికొందరిపై వివక్ష చూపుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్నప్పటికీ, మంచిర్యాల జిల్లాకు చెందిన వ్యక్తులు ఆసుపత్రి వ్యవహారాలపై అనవసర జోక్యం చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. సబ్ కాంట్రాక్టర్‌కు సన్నిహితురాలిగా చెప్పబడుతున్న మహిళా కార్మికురాలు గత ఆరు నెలలుగా ఒకే విభాగంలో కొనసాగుతుండగా, వారికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని, ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు సిబ్బంది కొరత తీర్చేందుకు నియమించిన కార్మికులపై కూడా అదనపు పనిభారం మోపుతున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. నిర్ణీత డ్యూటీ సమయం ముగిసిందని చెప్పినా వినిపించుకోకుండా అదనపు




సమయం పనిచేయాలని భయ భ్రాంతులకు గురి చేస్తూ ఒత్తిడి చేస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. అంతేకాకుండా, సూపర్వైజర్ తన వ్యక్తిగత అవసరాల కోసం తోటి కార్మికుల వద్ద అప్పుగా డబ్బులు తీసుకుని, తిరిగి ఇవ్వాలని అడిగిన వారినే విధుల్లో వేధిస్తున్నారనే ఆరోపణలు కూడా బలంగ వినిపిస్తున్నాయి. దీంతో పలువురు కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వాసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం దురదృష్టకరమని, వెంటనే జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రోస్టర్ విధానంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, కార్మికులపై అనవసర పనిభారం మోపకుండా వారి విధి సమయాల మేరకే పనులు అప్పగించాలని, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రభుత్వ అస్పత్రి పై ప్రత్యేక ద్రుష్టి సారించి, అస్పత్రిని వారానికోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి దినేష్ డిమాండ్ చేసారు.

# అన్నమయ్య జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ లో 13,128 కేసుల పరిష్కారం

నీలగిరి వార్త

అన్నమయ్య జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 13,128 కేసులు పరిష్కారమయ్యాయి. రాయచోటి, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా పలు కేసులు రాజీమార్గంలో పరిష్కరించి బాధితులకు పరిహారం అందజేశారు. రాయచోటిలో అత్యధికంగా 9,649 కేసులు పరిష్కారమై రూ. 1.14 కోట్లకు పైగా పరిహారం అందించగా, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, తంబళ్లపల్లె కోర్టుల్లోనూ గణనీయమైన కేసులు పరిష్కారమయ్యాయి. ఈ వివరాలను ఇన్‌చార్జ్ జడ్జి సుబహాన్ వెల్లడించారు.

# వర్షాల కోసం రైతుల ఎదురుచూపు

## వర్షాకాలంలోనూ భానుడి భగభగ

నీలగిరి వార్త

వర్షాకాలం మొదలై రోజులు గడుస్తున్నా చిన్నంబావి మండలంలో భానుడి ప్రతాపం ఏమాత్రం తగ్గడం లేదు. ఆదివారం మధ్యాహ్నం మండిన ఎండలతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. అత్యవసర పనులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వెనుకాడారు. ఈ కాలంలో మేఘావృత వాతావరణం, చిరుజల్లులు ఉండాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా భానుడు భగభగ మండుతున్నాడు. ఎండ తీవ్రతతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చల్లని పానీయాల దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. మరోవైపు వర్షాలు లేక ఉక్కపోత పెరగడంతో ప్రజలు అల్లాడుతున్నారు. సాగు పనులు ఆలస్యమవుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలోనూ ఎండాకాల వాతావరణం కొనసాగుతుండటంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) పర్యవేక్షణలో అందించే సిఫారసులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నియమించిన నిపుణుల కమిటీ

నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరణ చర్యలు చేపడుతామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణం, నిర్వహణ, డిజైన్లు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితుల్లో గేట్లు మూసి బ్యారేజీల్లో నీటిని నిలువచేయడం వల్ల ప్రమాదం పొంచి ఉందని ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకే నీటిని ఎత్తిపోయడం లేదని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తో పాటు మరికొందరు ప్రజాప్రతినిధులతో కలిసి ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి గారు మీడియా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు - మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటిని నిల్వచేసి ఎత్తిపోయడానికి వీలులేని పరిస్థితులు, ఎన్‌డీఎస్ఏ నివేదిక అంశాలను ముఖ్యమంత్రి గారు సమగ్రంగా వివరించారు. "కాళేశ్వరం బ్యారేజీలను పునరుద్ధరించే విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 2026 జూన్ 30 న టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీని నియమించింది. కాళేశ్వరంలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్, పునరుద్ధరణ అంశాలపై ఆ కమిటీ ప్రతిపాదనలకు లోబడి జరగాలని నిర్దేశించారు. ఎన్‌డీఎస్ఏ (టెక్నికల్) సభ్యుడు చైర్మన్‌గా, సీడబ్ల్యూసీ (డిజైన్స్ -- బీసీడీ) డైరెక్టర్, సీడబ్ల్యూసీ (డిజైన్ -- గేట్స్) డైరెక్టర్, ఎస్ఎంఆర్ఎస్ నుంచి ఎస్ఈ స్థాయికి తగ్గకుండా ఒక ప్రతినిధి, సీడబ్ల్యూపీఆర్ఎస్ నుంచి ఎస్ఈ స్థాయికి తగ్గకుండా ఒక ఇంజనీర్, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎస్ఈ స్థాయికి తగ్గకుండా ముగ్గురు ప్రతినిధులు ఉండే విధంగా టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ తెలంగాణ ప్రభుత్వ నిపుణులు, ఈ రంగంలో జాతీయ అంతర్జాతీయ నిపుణులతో పాటు ఇతరేతర నిపుణుల అభిప్రాయాలను కూడా తీసుకుంటుందని ఆ కమిటీని నియమిస్తూ జలశక్తి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను నిర్దేశించింది" అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. "ఎన్‌డీఎస్ఏ తుది నివేదికను పరిగణలోకి తీసుకుని టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ సూచనలను తూ.చ తప్పకుండా పాటించి అందుకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ప్రస్తుత పరిస్థితుల్లో బ్యారేజీల్లో నీటిని నిలువచేయడానికి ఏమాత్రం సహేతుకం కాదని ఎన్‌డీఎస్ఏ తన నివేదికలో చాలా స్పష్టంగా తెలిపింది. ప్రస్తుత సమస్యలతో పాటు పరిష్కారానికి అవసరమైన సూచనలు అన్నీ చేసింది.. అని చెప్పారు. ఆ నివేదికను పరిగణలోకి తీసుకుని ప్రాజెక్టును పునరుద్ధరించడానికి నిపుణుల కమిటీ సూచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది" అని అన్నారు. నీరు పారుతున్నప్పటికీ గోదావరి నుంచి నీటిని ఎత్తిపోయడం లేదని, ఆ విషయంలో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని, బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నందునే ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర వివరాలు తెలియజేస్తున్నాం అని వివరించారు. ఈ విషయంలో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆక్షేపిస్తూ, ఎన్‌డీఎస్ఏ సూచనలను పరిగణలోకి తీసుకుని మాట్లాడితే బాగుండేదని వ్యాఖ్యానించారు. "గోదావరి నదిలో నీళ్లు పారినంత మాత్రాన ఎత్తిపోయడానికి వీలుకాదు. అందుకు బ్యారేజీలు ఏమాత్రం అనుకూలం కాదు. నీటిని ఎత్తిపోయాలంటే ముందు నీటిని నిల్వచేయాలి. నిలువ చేయకుండా నీటిని ఎత్తిపోయడానికి అవకాశమే లేదు. పారుతున్న గోదావరి నుంచి నీటిని ఎత్తిపోయడానికి బ్యారేజీలు ఎందుకు? అని ప్రశ్నించారు. "దేశంలోని ప్రాజెక్టులు, డ్యామ్‌ల పర్యవేక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 30 న పార్లమెంట్ ద్వారా డ్యామ్ సేఫ్టీ యాక్ట్‌ను తెచ్చింది. ఈ అథారిటీ దేశ వ్యాప్తంగా ఎక్కడైనా సరే డ్యామ్‌ల తనిఖీలు, పర్యవేక్షణ, నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి తగిన యంత్రాంగంతో చట్టం రూపొందించారు. ఇలాంటి సందర్భాల్లో ఏ రాష్ట్రమైనా ఎన్‌డీఎస్ఏ ఆదేశాలు, సూచనలు పాటించాల్సిందే. 2023 లో మేడిగడ్డ ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే ఎన్‌డీఎస్ఏ పర్యటించి ప్రాథమిక నివేదిక అందించింది. ఆ తర్వాత పూర్తి స్థాయి నివేదికను అందించింది. మేడిగడ్డ 7వ బ్లాక్ వద్ద బ్యారేజీ పిల్లర్లు 1.2 మీటర్లు కుంగిపోయింది. ప్లానింగ్, డిజైన్, నిర్మాణం, నిర్వహణ లోపాల కారణంగానే ఆ ప్రమాదం ఏర్పడిందని చాలా స్పష్టంగా నివేదికలో పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యారేజీల్లో నీటిని నింపితే ప్రమాదకరమని ఎన్‌డీఎస్ఏ తన 365 పేజీల నివేదికలో చాలా స్పష్టంగా పేర్కొంది. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీటిని నింపడానికి పనికి రావు. మేడిగడ్డ 7వ బ్లాక్ డ్యామేజీ కావడం వల్ల మొత్తం బ్యారేజీపై ప్రభావం చూపించి దెబ్బతిన్నదని, ఆ కారణంగా నీటి నిల్వ సాధ్యం కాదని తేల్చింది. ఇప్పుడున్న దుస్థితిని అరికట్టడానికి మూడు బ్యారేజీల స్థిరీకరణ,



పునరుద్ధరణకు, సమగ్రమైన అంచనాలు అవసరమని ఎన్‌డీఎస్ఏ తన ఎగ్జిక్యూటివ్ సమ్మరీలో తేల్చిచెప్పింది. మొత్తం ప్రాజెక్టు పునరుద్ధరించాలంటే డిజైన్లు, మరమ్మతులు ఎన్‌డీఎస్ఏ లేదా సీడబ్ల్యూసీ ఆమోదంతో మాత్రమే చేయాలని స్పష్టంగా చెప్పింది" అని ముఖ్యమంత్రి స్పష్టంగా వివరించారు. "నీటిని ఎత్తిపోయడానికి పంపులు పనిచేయాలంటే మేడిగడ్డ బ్యారేజీ వద్ద 93.5 మీటర్ల మేరకు నీటిని నింపాలి. అప్పుడే పంపులకు నీటిని నింపడానికి వీలవుతుంది. నీటిని ఎత్తిపోయడానికి నిరంతరంగా ఆ స్థాయిలో బ్యారేజీలో నీటిని నిలువ చేయాలి. కనీసం 5 టీఎంసీల నీటిని నింపినప్పుడే కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారంలో పోయాలి. బ్యారేజీల్లో నీటిని నిలువ చేయాలంటే గేట్లు మూయాలి. గేట్లు మూస్తే మొత్తం బ్యారేజీకే ప్రమాదం పొంచి ఉందని ఎన్‌డీఎస్ఏ హెచ్చరించింది. పైగా బ్యారేజీ గేట్లపైన హైడ్రాలిక్ ఒత్తిడిని తట్టుకునే పరిస్థితి లేనందున, మరమ్మత్తులు చేసే వరకు గేట్లు మూయొద్దని, అన్ని గేట్లను ఎత్తిపెట్టాలని ఎన్‌డీఎస్ఏ స్పష్టంగా చెప్పింది" అని తెలిపారు. "గేట్లు మూయలేని పరిస్థితి ఉన్నప్పుడు మేడిగడ్డ నుంచి ఎత్తిపోసిన నీళ్లు అన్నారం నుంచి తిరిగి మేడిగడ్డకే చేరుకుంటాయే తప్ప ప్రయోజనం లేదు. అన్నారం 116.5మీటర్ల ఎత్తున నిల్వచేసి ఎత్తి, సుందిళ్లలో పోస్తే సుందిళ్ల బెడ్ లెవల్ 126.5 మీటర్లు మేరకు దాదాపు 20 మీటర్ల ఎత్తు నీటిని నిల్వచేయాలి. ఇలా ఒకదానిపై ఇంకొకటి ఆధారపడి, నీటిని నిల్వ చేయకుండా ఎత్తిపోయడం అసలు సాధ్యం కాదు. గేట్లు మూసి నీటిని నిల్వచేయడం వల్ల ప్రాజెక్టు మొత్తానికి ప్రమాదం ఉండొచ్చు. భద్రాచలం పట్టణం వరదలతో ముంచెత్తవచ్చు. ఊర్లకు ఊర్లు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది" అని హెచ్చరించారు. "నిజానికి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు, గుండెకాయ శ్రీపాద ఎల్లంపల్లి. గుండెకాయతో ఇప్పుడు ప్రాజెక్టు సాగుతోంది. 2019 జూన్ 21 న కాళేశ్వరం ప్రారంభిస్తే, ప్రాజెక్టు పూర్తి కాకముందే, 2020 మే 18 ఆనాటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇందులో లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్దకుండా నిర్మాణాలు చేపడితే బ్యారేజీకే ప్రమాదం ఉందని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి లేఖ రాశారు. (లేఖలోని అంశాలను చదివి వినిపించారు) ప్రాజెక్టును ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు ఉన్నాయని తెలిపారు" అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. "ఆ లోపాలను సరిదిద్దకపోవడం, పూర్తిగా నిర్లక్ష్యం వహించిన కారణంగా మేడిగడ్డ కుప్పకూలింది. దీనికి ముందు 2022 జూలై 14 న గోదావరి పోటెత్తిన సమయంలో రిటెయినింగ్ వాల్ కూలి కన్నెపల్లి పంప్‌హౌజ్ పూర్తిగా మునిగిపోయి దెబ్బతిన్నది. ఆ పంప్‌హౌజ్‌ను ఇప్పటికీ నూటికి నూరు శాతం సరిదిద్దలేదు. మేడిగడ్డ కుంగిపోయిన మరుసటిరోజున మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ కూడా చేయబడింది. 2023 అక్టోబర్ 22 న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులు పరిస్థితిని పరిశీలించి ప్రాజెక్టు డిజైన్, ప్లానింగ్, నాణ్యత, నిర్మాణం, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలను ఎత్తిచూపుతూ ఆ కారణంగానే మేడిగడ్డ కుంగిపోయిందని ప్రాథమిక నివేదిక అందించారు" అని చెప్పారు. "ప్రాజెక్టు పునరుద్ధరణకు నిపుణులతో ఏర్పాటు చేసిన కమిటీ, ఎన్‌డీఎస్ఏ సిఫారసులను పాటించాలన్న సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంది. వారి పర్యవేక్షణలో ప్రాజెక్టును పునరుద్ధరిస్తున్నాం. నిపుణుల పర్యవేక్షణలో ప్రాజెక్టును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రాజెక్టు పునరుద్ధరణ విషయంలో మాకు ఎలాంటి దురుద్దేశం లేదు. ఈ నెలలో టెస్టింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. ఆ తర్వాత ముంబయ్ ఐఐటీ, అంతర్జాతీయ నిపుణుల సూచనల మేరకు పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తాం. ఈ విషయంలో ఎన్‌డీఎస్ఏకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుంది" అని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

# వందేళ్ల చరిత్రకు..నిధుల వరద

## -ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నీలగిరి వార్త:



వందేళ్ల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదల చేసిందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత వర్షాకాలం పురాతన పోచారం ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయి గండిపడే పరిస్థితి వచ్చిన విషయం అందరికీ తెలిసిందేనని, దీంతో ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్ మరమ్మత్తు కోసం చేసిన ప్రతిపాదనలు చెత్త బుట్టల పాలయ్యాయని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టు అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందన్నారు. తాను చేసిన కృషి ఫలితంగా పోచారం ప్రాజెక్టులో శాశ్వత మరమ్మతుల కోసం ప్రభుత్వం 3 కోట్ల 58లక్షల రూపాయల పనులకు అనుమతులు మంజూరయ్యాయని అన్నారు. ఇందులో వరదల కారణంగా దెబ్బతిన్న రైట్ ఫ్లాంక్ కోర్ వాల్, అబట్మెంట్, డౌన్జమ్ వింగ్ వాల్, రిటర్న్ వాల్స్ శాశ్వత మరమ్మతులకు రూ.1.24 మంజూరు చేస్తూ ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ ఎండల కారణంగా దెబ్బతిన్న రైట్ ఫ్లాంక్ కోర్ వాల్, అబట్మెంట్, డౌన్జమ్ వింగ్ వాల్, రిటర్న్ వాల్స్ శాశ్వత మరమ్మతులకు కోటి 24 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ శాఖ నిధుల విడుదల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అదే విధంగా ఎడమ ఫ్లాంక్ వీర్, మధ్య వీర్, కుడి ఫ్లాంక్ వీర్ శాశ్వత మరమ్మతులు, సెక్షన్ అభివృద్ధి, ఆర్.ఎఫ్. బ్రిడ్జి మరమ్మతులు, ఎర్తెన్ బండ్ టో డ్రైన్స్ పునరుద్ధరణ తదితర పనులకు . 2 కోట్ల 34 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఈ నెల 10న ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, ఈ రెండు జీవోల ద్వారా పోచారం ప్రాజెక్టు భద్రత మరింత బలోపేతం కావడంతో పాటు వరదల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. అలాగే ఆయకట్టు రైతులకు సాగునీటి సరఫరా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా అందే అవకాశం ఏర్పడనుందని, రైతుల ప్రయోజనాలు నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోచారం ప్రాజెక్టు బలోపేతానికి అవసరమైన నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల మంజూరుతో పోచారం ప్రాజెక్టు పరిధిలోని రైతులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఓటును కాపాడటం బిఎల్ఏ బాధ్యత

## -బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి

## -కొత్తకోట లో 'సర్' సమావేశం

నీలగిరి వార్త:


ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటును కాపాడటం ప్రతి బిఎల్ఏ బాధ్యత అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట పట్టణంలో ఆదివారం జరిగిన బూత్ లెవెల్ 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి తో పాటు దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడి ఓటు అత్యంత విలువైనదని, ఆ ఓటును పరిరక్షించే బాధ్యత ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఏ లపై ఉందన్నారు.'సర్' ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా జరిగేలా బూత్ లెవెల్ బి ఎల్ ఓ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఓటర్‌కు అవగాహన కల్పించాలని సూచించారు..ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు సక్రమంగా నమోదయ్యేలా కృషి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని బిఎల్ఏ లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, జిల్లా కొ కన్వీనర్ రమేష్, జిల్లా కార్యదర్శి గట్టు మల్లేష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భరత్ భూషణ్, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, 'సర్' ఇంచార్జ్ నారాయ ణరెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, వివిధ మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు,ఆయా మండలలా కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# కల్తీ కాటు...ప్రజారోగ్యానికి చేటు

నీలగిరి వార్త

ఆహారం మనిషికి జీవనాధారం. అదే ఆహారం విషంగా మారితే సమాజానికి అంతకంటే పెద్ద ప్రమాదం మరొకటి ఉండదు. నేడు మార్కెట్‌లోకి వస్తున్న అనేక ఆహార పదార్థాలపై ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు యాదృచ్ఛికం కావు. పాలు, నెయ్యి, వంటనూనెలు, కారం, పసుపు, మసాలా దినుసులు, స్వీట్లు, తేనె, ప్యాకెట్ ఆహార పదార్థాలు, పానీయాలు... ఇలా రోజూ మన ఇంటి వంటగదిలోకి చేరే ప్రతి వస్తువూ ఇప్పుడు నాణ్యత పరీక్షకు నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం కల్తీ వ్యాపారం కాదు. ఇది ప్రజల ఆరోగ్యంపై జరుగు తున్న ఒక నిశ్శబ్ద యుద్ధం. నెమ్మదిగా శరీరాన్ని దెబ్బతీసే విషపూరిత వ్యాపారం. లాభాల కోసం మనుషుల ప్రాణాలను పణంగా పెట్టే అమానవీయ ధోరణి.కల్తీ అనేది ఒక వ్యక్తి చేసే చిన్న నేరం కాదు. దీనివెనుక ముడి పదార్థాల సరఫరాదారులు, అక్రమ తయారీ కేంద్రాలు, నకిలీ ప్యాకింగ్ యూనిట్లు, మధ్యవర్తులు, పంపిణీదారులు, కొంతమంది వ్యాపారులు కలిసి పనిచేసే భారీ నెట్‌వర్క్ ఉంటుంది. ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు ముద్రించడం, నాసిరకం పదార్థాలను కలిపి అసలైన ఉత్పత్తుల్లా విక్రయించడం, గడువు ముగిసిన వస్తువులకు కొత్త తేదీలు ముద్రించడం వంటి మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవి ఒక్కరోజులో పుట్టిన సమస్యలు కావు, సంవత్సరాలుగా పర్యవేక్షణలో ఏర్పడిన బలహీనతల ఫలితమే.ప్రతి పండుగ సీజన్‌లో, లేదా ఏదైనా ఘటన జరిగినప్పుడు అధికారులు దాడులు నిర్వహించి టన్నుల కొద్దీ కల్తీ వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే అసలు ప్రశ్న వేరే ఉంది. ఈ వస్తువులు మార్కెట్‌లోకి వచ్చేంత వరకు తనిఖీ వ్యవస్థ ఏమి చేస్తోంది? అక్రమ తయారీ కేంద్రాలు నెలల తరబడి ఎలా కొనసాగుతు న్నాయి?ప్రతి దాడి తర్వాత మళ్లీ అదే తరహా కల్తీ బయటపడుతుంటే, దాడులు సమస్యకు పరిష్కా రమా? లేక కేవలం ప్రచార చర్యలుగానే మిగిలిపో తున్నాయా? కల్తీని అరికట్టాలంటే చిన్నచిన్న దుకాణాలపై చర్యలు తీసుకోవడం సరిపోదు. మూలాలను ఛేదించే దిశగా దర్యాప్తు సాగాలి. అక్రమ సరఫరా గొలుసును పూర్తిగా విచ్ఛిన్నం చేయాలి. కల్తీ ఆహారం వల్ల వచ్చే నష్టం వెంటనే కనిపించకపోవచ్చు. కానీ అది శరీరాన్ని లోపల నుంచి నెమ్మదిగా దెబ్బతీస్తుంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, జీర్ణవ్యవస్థ వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపు తుంది. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. అందుకే కల్తీని సాధారణ ఆర్థిక నేరంగా కాకుండా, ప్రజల ప్రాణాలపై జరిగే దాడిగా పరిగణించే సమయం ఆసన్నమైంది. ఆహార భద్రతకు సంబంధించిన చట్టాలు దేశంలో కొదవలేదు. కానీ వాటి అమలులోనే సమస్య ఉంది. నమూనాల సేకరణ, ప్రయోగశాల పరీక్షలు, కేసుల



విచారణ, శిక్షల అమలు వంటి ప్రక్రియలు నెలల తరబడి, కొన్నిసార్లు ఏండ్ల పాటు సాగుతుండటంతో నేరస్థులకు భయం లేకుండా పోతోంది. కల్తీ కేసుల విచారణకు ప్రత్యేక వేగవంతమైన న్యాయవ్యవస్థ అవసరం. భారీ జరిమానాలతో పాటు పునరావృత నేరాలకు శాశ్వత లైసెన్స్ రద్దు, ఆస్తుల స్వాధీనం వంటి కఠిన చర్యలు అమలైతేనే పరిస్థితిలో మార్పు కనిపిస్తుంది.ప్రతి జిల్లాలో అత్యాధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలి. వినియోగదారులు మొబైల్ ద్వారా ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించాలి. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ నంబర్ ఇచ్చి, నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేయాలి. దాడుల వివరాలు, పరీక్షల ఫలితాలు, శిక్షలు, లైసెన్స్ రద్దు చేసిన సంస్థల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచితే పారదర్శకత పెరుగుతుంది. భయమే నేరస్థులకు మొదటి శిక్ష. అలాగే ప్రభుత్వం మాత్రమే కల్తీని అరికట్టలేదు. వినియోగదారుడే మొదటి నిఘా అధికారి. కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత గుర్తులు పరిశీలించాలి. బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమానాస్పద వస్తువులపై వెంటనే ఫిర్యాదు చేయాలి. సామాజిక మాధ్యమాల్లో నిర్ధారణ లేని ప్రచారం కాకుండా అధికారులకు ఆధారాలతో సమాచారం అందించాలి. ప్రజల అప్రమత్తత పెరిగితేనే కల్తీ వ్యాపారుల మార్కెట్ కుంచించుకు పోతుంది.ప్రభుత్వాలు రోడ్లు వేయవచ్చు. భారీ భవనాలు నిర్మించవచ్చు. పెట్టుబడులు తీసుకురావచ్చు. పారిశ్రామిక అభివృద్ధి సాధించవచ్చు. కానీ ప్రజలు తినే ఆహారం సురక్షితంగా లేకపోతే ఆ అభివృద్ధికి అసలు అర్థమే ఉండదు. ఆహార భద్రత అనేది కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత కాదు. అది పాలనకు ప్రమాణం. ప్రజల ప్రాణా లను కాపాడే అత్యంత ప్రాథమిక బాధ్యత. కల్తీపై పోరాటం ఒకరోజు దాడులతో ముగిసేది కాదు. అది నిరంతర పర్యవేక్షణ, కఠిన చట్టాల అమలు, పారదర్శక పరిపాలన, బాధ్యతాయుత వ్యాపారం, అప్రమత్తమైన ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంత మవుతుంది.

# ఇంటిపై తెగిపడిన 33 కేవీ విద్యుత్ తీగ.. తప్పిన పెను ప్రమాదం

నీలగిరి వార్త



కలికిరి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ మెయిన్ రోడ్ ఏ-బ్లాక్‌లో శనివారం 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగ తెగి వైజాగ్ బాషా ఇంటిపై పడడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వాయల్పాడు--కందూరు ఫీడర్‌కు చెందిన విద్యుత్ తీగ ఇంటిపై పడటంతో మూడు అంతస్తుల్లో నివసిస్తున్న కుటుంబాల ఇళ్లలోని టీవీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, లైట్లు, విద్యుత్ మీటర్లు, వైరింగ్ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించాలని, బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు.సమాచారం అందుకున్న వెంటనే పీలేరు విద్యుత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఈ ముజిబుర్ రెహమాన్ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, సిబ్బందితో కలిసి తెగిన తీగ స్థానంలో కొత్త వైరును అమర్చి సమస్యను పరిష్కరించారు. ఘటనపై స్థానికులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్మికులకు అండగా ఉంటా

## - బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్

నీలగిరి వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు జగిత్యాల జిల్లా బిజెపి కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ను విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు ఆదివారం స్వర్ణకార సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కార్మికులు వారికి చట్టపరమైన హక్కులు వారికి ప్రభుత్వం తరఫున న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అంతేకాకుండా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు,వంగళ భాస్కర్,కడార్ల రత్నయ్య తుమ్మనపల్లి గంగాధర్ తుమ్మనపల్లి కిరణ్ కుమార్, యెగ్యారపు వెంకటరమణ పురుషోత్తం, పట్టణ స్వర్ణకార సంఘం తాజా మాజి అధ్యక్ష కార్యదర్శులు గన్నేరువరం బుచ్చయ్య, గుగ్గిల్ల సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.



# ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల14న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్

## ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్ర

## రూ.11 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం

## ఏబీవీపీ గోదావరిఖని నగరంలో సంయుక్త కార్యదర్శి ఓరుగొండ రుషిక్ మండిపాటు

నీలగిరి వార్త

రాష్ట్రంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఏబీవీపీ కార్యదర్శి ఒరుగొండ రుషిక్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. జూలై 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని రకాల విద్యాసంస్థల బంద్కు పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని రుషిక్ తెలిపారు.ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రస్తుతం రూ.11,000 కోట్ల పేరుకుపోయాయని బకాయిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఏటా 2 లక్షల మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని, 4.5 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తానే స్వయంగా విద్యాశాఖను కలిగి ఉన్నప్పటికీ బకాయిలు విడుదల చేయకపోవడం దుర్మార్గం. హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీఛార్జీలు చేయిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారు." అని ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి ఒరుగొండ రుషిక్ మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యాసంస్థలు మరోసారి ఉద్యమ వేదికలుగా మారి కాంగ్రెస్ ప్రభుత్వానికి మరణశాసనం రాస్తాయని హెచ్చరించారు. జులై 14న చేపట్టే రాష్ట్రవ్యాప్త బంద్ను విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిత్య , శ్రేహన్ తదితరులు పాల్గొన్నారు.

